
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు జిల్లా వార్తలు

5

గురువారం 18 ఏప్రిల్ 2024



- మంగళ సూత్రాలను భక్తులకు చూపుతున్న అర్చకులు



- అంగన్వాడీల్లో పౌష్టికాహారం అంతంతే
- సాంకేతిక సమస్యలతో పోషకు దూరం
- నాలుగు రకాల యాప్‌ల్లో నమోదైతేనే ఇండెంట్
- ప్రతి నెలా 30శాతం మందికి అందని పోషకాహారం
- వచ్చిన సరుకుల పంపిణీతో సరిపుచ్చుతున్న సిబ్బంది

పోషణ అసంపూర్ణం

గుంటూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): వైఎస్సార్ సంపూర్ణ పోషణ అంతంతగానే ఉంది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అంగన్వాడీ వ్యవస్థ అంతకంతకూ అధ్వానంగా మారిపోతోంది. పోషకాహార లోపంతో బాధపడే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు తగిన పోషణ అందకుండానే పోతోంది. సాంకేతికంగా మరింత మెరుగుపడాల్సిన వ్యవస్థ అంతకంతకూ దిగజారిపోతోంది. నూతనంగా రూపొందించిన యాప్‌ల కారణంగా సక్రమంగా సరుకులు అందడం లేదు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో మొత్తం 5,399 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా 3లక్షల 83వేలమందికి పోషణ పొందుతున్నారు. గుంటూరు జిల్లాలోని 1,480 అంగన్వాడీ కేంద్రాల్లో 10140 మంది గర్భిణులు, 7,804 మంది బాలింతలు, పల్నాడు జిల్లాలోని 1888 అంగన్వాడీ కేంద్రాల్లో 12,348 మంది గర్భిణులు, 9,289 మంది బాలింతలు, బాపట్ల జిల్లాలో 2,031 అంగన్వాడీ కేంద్రాల్లో 7,738 మంది గర్భిణులు, 6,147 మంది బాలింతలు పోషణ పొందుతున్నారు. కాగా మూడు జిల్లాల్లో 2లక్షల 70వేల 950 మంది మూడేళ్లలోపు చిన్నారులు, 59 వేల 389 మంది మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యాప్‌ల కారణంగా వీరిలో మూడో వంతు మందికి పోషణ లభించడం లేదని తెలుస్తోంది.

పోషణ ఇలా..

గర్భిణులు, బాలింతలకు ప్రతి నెలా 25 కోడి గుడ్లు, 5 లీటర్ల పాలు, 3 కిలోల బియ్యం, కేజీ కంది పప్పు, అర లీటరు నూనె, 2 కేజీల రాగిపిండి, ఒక కేజీ అటుకులు, వేరుశనగ చిక్కీలు, ఎండు కర్జూరం, బెల్లం పావు కిలో చొప్పున పోషకాహారం కింద అందిస్తారు. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ప్రతి నెలా 25 గుడ్లు, రెండున్నర లీటర్లు పాలు, రెండున్నర కిలోల బాలామృతం అందిస్తారు. ప్రీ స్కూల్ పిల్లలకు భోజనం అక్కడే వండి పెట్టాలి. బియ్యం 75 గ్రాములు, కందిపప్పు 15 గ్రాములు, నూనె 5 గ్రాములు మాత్రమే వారికి భోజనానికి ఇస్తారు. దాంతో పాటు రోజుకు ఒక గుడ్డు, 100 మి.లీ.ల పాలు పిల్లలకు ఇవ్వాలి. నామమాత్రంగా కేటాయించే బియ్యం, కందిపప్పు, నూనెతో పిల్లలకు సరైన భోజనం లభించడం లేదు. దీంతో ప్రీ స్కూల్ పిల్లలు పోషణకు దూరమైపోతున్నారు. కాగా మిగిలిన వారికి ఇండెంట్ సరిగా రాకపోవడంతో వచ్చినవాటితో అంగన్వాడీ సిబ్బంది సరిపుచ్చుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సంపూర్ణపోషణ

పోషకాహారలోపంతో బాధపడే చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందించాలి. అయితే ఏటా పాలు, కోడిగుడ్ల సరఫరా సక్రమంగా జరగక ఇబ్బందులు పడిన లబ్ధిదారులు ఇప్పుడు యాప్‌ల పుణ్యాన పోషణకు దూరమై పోతున్నారు. నాలుగు రకాల యాప్‌ల్లో తలెత్తే సాంకేతిక సమస్యల కారణంగా అనేకమందికి సక్రమంగా సరుకులు అందడంలేదు. ఒక రకంగా చెప్పాలంటే పోషణ కార్యక్రమానికే ఈ యాప్‌లు అడ్డంకిగా మారాయని ఉద్యోగులు, లబ్ధిదారులు చెబుతున్నారు. యాప్‌లన్నింట్లోనూ నమోదైతేనే ఇండెంట్ వస్తుంది లేదంటే ఆ అంగన్వాడీ కేంద్రానికి సరుకులు కేటాయింపు జరగదు. దీంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు పోషణ అందక అల్లాడుతున్నారు.

యాప్‌లో లబ్ధిదారుల పేర్లు నమోదైనా, ఎఫ్ఆర్‌సీలో నమోదైనా లబ్ధిదారులకు మాత్రం ప్రభుత్వం ఇండెంట్ ఇవ్వడం లేదని అంగన్వాడీ సిబ్బంది చెబుతున్నారు. దీనిపై అధికారులను ప్రశ్నించగా అన్ని యాప్‌ల్లో లబ్ధిదారులు నమోదు కావాల్సిందేనని, ప్రత్యేకంగా పోషణ ట్రాకర్ యాప్‌లో నమోదైతేనే ఇండెంట్ వస్తుందని చెబుతున్నారని అంటున్నారు. దీనిపై రెండు రోజుల క్రితం ప్రత్యేక సమావేశం నిర్వహించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారని కూడా తెలుస్తోంది. దీంతో సిబ్బంది పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి చందంగా మారింది. ఇండెట్ ఇవ్వ డానికి అధికారులు ఇబ్బంది పెడుతుంటే, పోషణ రాక లబ్ధిదారులు ఒత్తిడి పెడుతున్నారు. దీంతో వారు నలిగిపోతున్నారు. అయితే ప్రభుత్వ నిర్వాకం కారణంగా లబ్ధిదారులు క్రమంగా పోషణ కార్యక్రమానికి దూరమయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

యాప్‌లు తెచ్చిన తంటా

గతంలో అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల హాజరు నమోదు చేసేవారు. దాని ఆధారంగా వారికి పోషణ ఖరారయ్యేది. కానీ ప్రభుత్వం తాజాగే అనేక యాప్‌లు రూపొందించింది. ప్రతిరోజూ మొత్తం నాలుగు రకాల యాప్‌ల్లో లబ్ధిదారులను నమోదు చేయాలి. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పోషణ ట్రాకర్ యాప్‌లో ప్రతి రోజూ ఆధార్ వెరిఫికేషన్ చేయించాలి. ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్) యాప్‌లో ప్రతి రోజూ లబ్ధిదారుల ముఖ హాజరు నమోదు చేయాలి. వైఎస్సార్ సంపూర్ణ పోషణ యాప్‌లో పేర్లు నమోదు చేయాలి. మిల్క్ యాప్‌లో నమోదు చేయాలి. ఈ యాప్‌లలో నమోదు చేసేటప్పుడు అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. యాప్‌లో నమోదు చేసే సమయంలో ఏరోజు కారోజు అవి ఎగ్జిస్టింగ్ అని వస్తున్నాయి. దీంతో పేర్లు నమోదు కావడం లేదు. లేదంటే నేరుగా డస్టుబిన్‌లోకి పేర్లు వెళ్లిపోయి, నమోదైనది లేనిదీ తెలియడం లేదని అంగన్వాడీ సిబ్బంది చెబుతున్నారు. ఇలా అన్ని యాప్‌లలో పేర్లు సక్రమంగా నమోదైనదీ లేనిది తెలియడం లేదు. ఇండెంట్ వచ్చిన తరువాత చూసుకుంటే సగం మందికి ఇండెంట్ రావడం లేదని, దీంతో తాము కేంద్రాలను నడపడం కష్టమైపోయి, లబ్ధిదారులతో మాటలు పడాల్సి వస్తోందని సిబ్బంది వాపోతున్నారు.



- వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు
- రామ నామస్మరణలతో తరించిన భక్తజనం
- అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవాలు
- భక్తులతో కిక్కిరిసిన శ్రీరామ, ఆంజనేయస్వామి దేవాలయాలు

కల్యాణం కమనీయం

బాపట్ల, తెనాలి, ఏప్రిల్ 17: శ్రీరామనవమి వేడుకలు వాడవాడలా బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా రామ నామస్మరణలతో తరించారు. జిల్లాలోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణాలు, పల్లెల్లో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించి పులకించిపోయారు. వాడవాడలా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయాల్లో వేకువ జాము నుంచే స్వామి మూలవిరాట్‌కు అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ, వడపప్పు, పానకం అందజేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కల్యాణంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు.

- బాపట్ల పట్టణం, మండలంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బాపట్లలోని రథం బజారులో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నవమి వేడుక, శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపించారు. భీమావారిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీకోదండరామస్వామి దేవాలయంలో నిర్వహించిన నవమి ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రేపల్లె పట్టణం, గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి అన్నదానాలు చేశారు. పాత స్టేట్ బ్యాంక్ వద్ద బాలభక్త బృందం వారిచే 58వ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. వేమూరు, అబ్బనగూడవల్లి, కుచ్చెళ్ళపాడు, చావలి కొత్తపాలెం, జంపని, వరహాపురం, పెనుమర్రు గ్రామాల్లోని పురాతన రామాలయాల్లో ఆగమ శాస్త్ర ప్రకారం మూడు రోజుల దీక్షతో వార్షిక నవమి ఉత్సవాలు నిర్వహించారు. చావలిలోని ఎనిమిది దిక్కుల ఉన్న రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగగా జరిపారు. భద్రాద్రి రాముని కల్యాణం నిర్వహించే సమయంలోనే చుండూరు, ఆలపాడు, మండూరు, మోదుకూరు, నడిగడ్డపాలెం గ్రామాల్లో పూర్వకాలం నుంచి సంప్రదాయ బద్ధంగా జరుగుతున్న వేడుకలు ఈ ఏడాది కూడా కొనసాగాయి.



తెనాలిలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్త జనం

జాతరను తలపించిన తెనాలి

శ్రీసీతారాముల కల్యాణోత్సవంతో తెనాలి మెయిన్ రోడ్డు, బోసురోడ్డు జాతరను తలపించాయి. విశాలమైన చలువ పందిళ్లలో అందమైన వేదికలు సిద్ధం చేసి స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్వామి వారిని దర్శించుకున్నారు. గాడిబావి సెంటర్‌లోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయం ముంగిట కన్నుల పండువగా కల్యాణం జరిపించారు. మెయిన్ రోడ్డులో పలు చోట్ల వ్యాపారులు వేదికలు ఏర్పాటు చేసి రాముల వారి కల్యాణాలను జరిపించారు.





గుంటూరు గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి గుడి వద్ద నుంచి ప్రారంభమైన శోభాయాత్ర

శోభాయమానంగా శోభాయాత్ర

గుంటూరు(తూర్పు): శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా గుంటూరులో శ్రీరామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శోభాయాత్ర అట్టహాసంగా జరిగింది. బృందావన్‌గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద శోభాయాత్రను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ దంపతులు ప్రారంభించారు. సీతారాములు ఉత్సవ విగ్రహాలతో పాటు ఆంజనేయ స్వామి విగ్రహాలను రథోత్సవంలో ఏర్పాటు చేశారు. జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ నినాదాలతో భక్తులు యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు, ముస్లిం మహిళలు తాగునీరు, మజ్జిగను పంపిణీ చేశారు.





- తహసీల్దార్ గది ఎదుట బైఠాయించి క్షమాపణ చెప్పాలంటూ ఆందోళన చేస్తున్న గొట్టిపాడు గ్రామస్థులు

నీరడిగితే.. నోరు పారేసుకున్నారు..

- ఆర్డీవో సాక్షిగా ఓ అధికారి నిర్వాకం
- ఆగ్రహించిన గొట్టిపాడు గ్రామస్థులు
- తహసీల్దార్ గది ఎదుట బైఠాయించి నిరసన

ప్రత్తిపాడు, ఏప్రిల్ 17: తమ గ్రామానికి గుక్కెడు నీరు అడిగేందుకు వచ్చిన గొట్టిపాడు గ్రామస్థులపై ఓ అధికారి నోరు పారేసుకున్నాడు. ఆ అధికారి మాటలతో అక్కడికి వచ్చిన గొట్టిపాడు గ్రామ సర్పంచ్ మరియరాణితో పాటు టీడీపీ నాయకులు విస్తుపోయారు. తాగునీరు అడుగుతుంటే బయటకు వెళ్లమంటున్నారు.. ఇది ప్రభుత్వ కార్యాలయమేనా అంటూ... వారు అధికారులేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన గొట్టిపాడులో తాగునీటి సమస్య వెంటాడుతోంది. ప్రస్తుతం సాగర్ ద్వారా విడుదల చేసిన నీరు తమ గ్రామానికి కూడా ఇవ్వాలంటూ సర్పంచ్ ప్రత్తిపాటి మరియరాణితో పాటు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. అయితే నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఆర్డీవోతో పాటు ఇతర అధికారులు అక్కడ ఉన్నారు. అక్కడ విధుల్లో ఉన్న ఓ అధికారి గ్రామస్థుల తాగు నీటి బాధలను పట్టించుకోకుండా వారిపై నోరు పారేసుకున్నాడు. దీంతో ఆగ్రహించిన వారు చిన్నచూపు చూస్తారా అంటూ మండిపడుతూ తహసీల్దార్ గది ఎదుట బైఠాయించారు. తహసీల్దార్ పద్మజ వచ్చి ఆ అధికారి తరపున క్షమాపణ చెప్పడంతో గ్రామస్థులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.



అధికారి తరపున క్షమాపణలు చెపుతున్న ప్రత్తిపాడు తహసీల్దార్ పద్మజ

రెండేళ్లలో చుక్కనీరు ఇచ్చారా..

గత రెండేళ్లలో కాల్వల ద్వారా చుక్కనీరు చెరువులకు ఇచ్చారా అంటూ గ్రామస్థులు ప్రశ్నించారు. సాగర్ ఆయకట్టుకు చివరన ఉన్న మా గ్రామానికి ఎన్ని సార్లు నీరువదిలినా చుక్క నీరు ఇవ్వలేదని, ఏవో వర్షాలు, వరదల కారణంగా వచ్చిన నీటితోనే కాలం గడుపుతున్నామన్నారు. ఇప్పుడు నీరు ఇవ్వకపోతే మా గ్రామం పరిస్థితి ఏమిటంటూ ప్రశ్నించారు.



మాట ఇచ్చి.. మరిచాడు..

- జగన్ హామీలన్నీ నీటిమూటలే
- సీఎం అయ్యేందుకు కొన్ని.. అయ్యాక ఎన్నో
- ఎన్నికల్లో గెలుపు కోసం అమరావతే రాజధాని అని మోసం

గుంటూరు, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): మాట తప్పను.. మడమ తిప్పను.. అంటూ దీర్ఘాలు తీసే ముఖ్యమంత్రి జగన్ మాటిచ్చి మరిచార నేందుకు ఎన్నో నిదర్శనాలు కంటికి కనిపిస్తు న్నాయి. ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో, ముఖ్య మంత్రి పదవి చేపట్టిన తర్వాత జిల్లా పర్యట నలో జగన్ హామీల జల్లులు కురిపించారు. అయితే ఐదేళ్లలో ఒక్కటంటే ఒక్క హామీని కూడా జగన్ నెరవేర్చిలేకపోయారు. పలు ప్రాజె క్టులకు శంకుస్థాపనలు చేశారు కానీ.. పైసా నిధులు విడుదల చేయలేదు. ఎన్నికలకు ముందు గుంటూరు జిల్లా ఓటర్లను ఆకట్టుకునేందుకు అమరావతే రాజధానిగా ఉంటుందని హామీ ఇచ్చారు. తాడేపల్లి ప్రాంతంలో సొంత నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలను మాయలో పడేశారు. అయితే ఓట్లు వేయించుకుని అమ రావతిని అభివృద్ధి చేయకపోగా మూడు ముక్క లు చేయాలనే విఫలయత్నం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి అయ్యాక కొత్తగా ఏర్పాటైన గుంటూరు జిల్లాకు వచ్చిన సందర్భాల్లో పలు హామీలు ఇచ్చినప్పటికీ అందులో ఒక్కటి కూడా ఈ ఐదేళ్లలో నెరవేర్చలేదు. తాగు, సాగు నీటి అవసరాలకు మూలాధారమైన గుంటూరు ఛానల్‌ను విస్తరించి, పొడిగిస్తానని ఇచ్చిన హామీ కేవలం జీవోకే పరిమితమైంది. శంకర్‌విలాస్ బ్రిడ్జిని రూ.138 కోట్లతో విస్తరింప చేస్తానని ఇచ్చిన హామీ కూడా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. 2019 ఎన్నికల నాటికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గుంటూరు నగరంలో యుజీడీ పనులు ముమ్మరంగా జరిగాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అవి నిలిచిపోయాయి. సీఎం హోదాలో జగన్ 2022 నవంబరు 11న విజ్ఞాన మందిరంలో జరిగిన సభ సాక్షిగా రూ.230 కోట్లతో యుజీడీ పనులు రివర్స్ టెండరింగ్ విధానంలో పునః ప్రారంభిస్తామని చెప్పారు. అయినప్పటికీ నేటికీ అవి ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. అదేవిధంగా రెడ్డిపాలెం దగ్గర ఆర్‌వోబీ, శ్యామలానగర్, నెహ్రూనగర్‌లలో ఆర్‌యూబీలు నిర్మి స్తామని సీఎం జగన్ ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదు. 2022 జనవరి ఒకటిన ప్రత్తి పాడు వచ్చిన సందర్భంలో అక్కడి ప్రధాన రోడ్డును విస్తరించి డబుల్ లైన్‌గా చేస్తానని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని ఇచ్చిన హామీ కూడా నేటికీ నెరవేరలేదు. అదే సభలో పెదనందిపాడులో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని సీఎం జగన్ చెప్పినప్పటికీ నేటికీ కనీసం శంకుస్థాపన కూడా జరగలేదు.



గుంటూరు ఛానల్ దుస్థితి



యూజీడీ పరిస్థితి (పాత చిత్రం)



అరండల్‌పేట ఫ్లైఓవర్



పార్టీలో చేరిన ముఖ్య నేతలతో లోకేశ్, పెమ్మసాని, నసీర్

వైసీపీకి భారీ షాక్

- టీడీపీలోకి భారీగా చేరికలు
- మాజీ ఎమ్మెల్యే సుభాని సహా 500 మంది..
- రావి వెంకటరమణ నేతృత్వంలో భారీగా..
- పసుపు కండువాలతో పార్టీలోకి లోకేశ్ ఆహ్వానం

గుంటూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అధికార వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. గుంటూరు టీడీపీ లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు అభ్యర్థి మహమ్మద్ నసీర్ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే షేక్ నంబూరు సుభాని, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్, వైసీపీ కార్పొరేటర్లు షేక్ మీరావలి, చిష్టీ బాష, వేముల జ్యోతి, మాజీ కార్పొరేటర్లు కుర్రా రవి, లాయర్ బుజ్జి, అబ్దుల్ కలామ్, అబ్రహంలతోపాటు 500 మంది పార్టీలో చేరారు. గుంటూరు బస్టాండ్ నుంచి ఉండవల్లి వరకు సుభాని అనుచరవర్గం ర్యాలీ నిర్వహించింది. అనంతరం టీడీపీ యువనేత లోకేశ్ వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే సుభాని చేరికతో తూర్పు నియోజకవర్గంలో సమీకరణలు మారనున్నాయి. గత ఎన్నికల్లో తమ గెలుపునకు కృషి చేసిన సుభాని టీడీపీలోకి వెళ్లడంతో వైసీపీ నాయకుల్లో కొత్తగా గుబులు రేకెత్తిస్తోంది.

- పెమ్మసాని కృషితో వైసీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి నాగరాజు, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జి కొలకలూరి కిరణ్, గుంటూరు 17వ వార్డు బీసీ నాయకుడు బందారు గోపీ యాదవ్, తెనాలి 31, 30 వార్డుల వైసీపీ నాయకులు రేపూడి సురేష్ బాబు, రావూరి అంకమ్మలు కూడా టీడీపీలో చేరారు.
- మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లు 53 మంది టీడీపీలో చేరారు.
- గుంటూరు తూర్పు నియోజకవర్గం ఒకటో డివిజన్ జియావుద్దీన్‌నగర్‌కు చెందిన వంద మంది టీడీపీలో చేరారు.

అమరావతిని నాశనం చేశారు

- ఉన్మాది అధికారంలోకి వస్తే ఇదే జరుగుతుంది
- టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- కూటమి నేతలతో కలసి రాజధానిలో పర్యటన


దుండగులు ధ్వంసం చేసిన అమరావతి గ్యాలరీని పరిశీలిస్తున్న పెమ్మసాని

తుళ్లూరు, మార్చి 17: ఒక ఉన్మాది అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో అమరావతి రాజధానే ఉదాహరణ అని గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన రాజధాని అమరావతిలో పర్యటించారు. తొలుత ప్రధాని శంకుస్థాపన చేసిన ఉద్దండ్రాయునిపాలెంలో ధ్వంసం చేసిన అమరావతి నమూనా గ్యాలరీ పరిశీలించారు. పవిత్రమైన నీరు మట్టి నిక్షిప్తం చేసిన ప్రదేశంలో ప్రదక్షణ చేసి కొబ్బరి కాయ కొట్టారు. అనంతరం టీడీపీ ప్రభుత్వంలో కట్టిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలను పరిశీలించారు. ఆ తరువాత పర్మినెంట్ అసెంబ్లీ, సచివాలయం భవనాల కోసం వేసిన ఫౌండేషన్‌లు నీళ్లలో ఉండటం, ఐరన్ తుప్పు పట్టటాన్ని రైతులు పెమ్మసానికి చూపించారు. దీంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శాఖమూరు లో అంబేద్కర్ స్మృతి సందర్శించి విలేకరులతో పెమ్మసాని మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత నిర్మాణ కంపెనీలను తరిమేసి అమరావతిని అడవిని చేశారన్నారు. ఇక్కడ ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పారన్నారు. ఐదేళ్లలో ఓ ఒక్కటీ నిరూపించలేక పోయారన్నారు. 125 కేంద్ర ప్రభుత్వ సంస్థలకు మౌలిక వసతులు కల్పించకుండా అడ్డుకున్నాడన్నారు. పది లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అమరావతిని నిర్వీర్యం చేశాడన్నారు. రాజధానిలో ఐదు వేల టిడ్కో గృహాలు వృధాగా వదిలేశాడన్నారు. గత ప్రభుత్వం రాజధాని అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలను జగన్ ధ్వంసం చేశాడన్నారు. ఆర్ -5 జోన్ పేరిట అభివృద్ధి కారిడార్ ప్రాంతాన్ని విధ్వంసం చేశాడన్నారు. బయట ప్రాంతాల వారికి ఇంటి స్థలం ఇక్కడ ఇచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూశాడన్నారు. అమరావతిలో ఒకే వర్గం వారికి భూములున్నాయని తప్పుడు ప్రచారం చేశాడన్నారు. 20వేల మంది చిన్న సన్నకారు రైతులు భూములిచ్చారని తెలిపారు. 70 బహుళ అంతస్తుల భవనాలను సీఎం జగన్ రెడ్డి గాలికి వదిలేశాడన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేదన్నారు. నిర్మాణాలు జరుగుతుంటే లక్ష మందికి పని దొరికేదన్నారు. అంబేద్కర్ స్మృతి వనం కోసం ఉద్దేశించిన ప్రాంతాన్ని నాశనం చేశారన్నారు. దీన్ని కూడా రాజకీయం చేసి వేరే చోట అంబేద్కర్ విగ్రహం పెట్టారన్నారు. రాజధానిలో జరిగిన విధ్వంసం చూస్తుంటే చాలా ఆవేదన కలుగుతుందని పెమ్మసాని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం రాజధాని కోసం ఖర్చు చేసిన పదివేల కోట్ల రూపాయలు వృధా అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. అమరావతిలో హృదయ విదారకరమైన పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు, దళిత, మైనార్టీ, మహిళా జేఏసీ నేతలు, సభ్యులు, టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




అమరావతిలో తవ్వేసిన రోడ్డును పరిశీలిస్తున్న పెమ్మసాని , రైతు జేఏసీ నేతలు


రాజధానిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు జేఏసీ నేతలతో పెమ్మసాని చంద్రశేఖర్

పల్నాడును సస్యశ్యామలం చేస్తాం

- రూ. 159 కోట్లు నిధులు తెస్తే ఎమ్మెల్యే ఒక్క పని చేయలేదు
- కూటమి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలకు పరిష్కారం
- నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు
- బొల్లాకు రాజకీయ సమాధి ఖాయం : జీవీ


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ కృష్ణదేవరాయలు

శావల్యాపురం, ఏప్రిల్ 17: ఉమ్మడి కూటమి అధికారంలోకి రాగానే గోదావరి జలాలను తెచ్చి సాగర్ కుడికాలువకు కలిపి పల్నాడు జిల్లాను పాడిపంటలతో సస్యశ్యామలం చేస్తామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శావల్యాపురం మండలంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో గోదావరి జలాలను నకరికల్లు వద్ద సాగర్ కుడికాలువకు కలిపేందుకు అనుమతులు తెచ్చి పనులు ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం దాన్ని నిలిపివేసిందని, కూటమి అధికారంలోకి రాగానే పనులను పునఃప్రారంభించి పల్నాడు జిల్లాలోని రైతులందరికీ రెండు పంటలకు సాగునీరందిస్తామన్నారు. వినుకొండలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జీవీ రూ.159 కోట్లు నిధులు తెస్తే ఎమ్మెల్యే బొల్లాకు చేతకాక నిలిపివేశారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణను పూర్తి చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కార్పొరేషన్‌ల ద్వారా రాయితీ రుణాలిచ్చి వారిని ఆదుకొంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ కాలనీలు ఏర్పాటు చేసి ప్రతి పేదవానికి రెండు సెంట్లు స్థలాన్నిచ్చి ఇళ్ళు కట్టిస్తామన్నారు. 50 ఏళ్ళు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 4వేలు చొప్పున ఫించన్‌ను అందిస్తామన్నారు. ఎమ్మెల్యే బొల్లా దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. బొల్లాను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా వినుకొండను పూర్తిగా కబ్జా చేశాడని, వినుకొండ అభివృద్ధిలో ఆయన పాత్రేమీ లేదన్నారు.


లావు, జీవీలకు హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

శావల్యాపురం మండలంలో విశేష ఆదరణ

శావల్యాపురం, శానంపూడి, బొందిలిపాలెం, మతుకుమల్లి గ్రామాల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు బుధవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ప్రచారంలో పాల్గొన్నారు. శావల్యాపురంలోని ఎస్టీకాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, రైల్వేగేటు వద్ద ఆర్‌యూబీని ఏర్పాటు చేయాలని, రైల్వేలైన్ అభివృద్ధి పనుల్లో పూడిపోయిన పంటకాలువను పునరుద్ధరించి 400 ఎకరాలకు సాగునీరు అందేలా చూడాలని స్థానికులు కోరగా అధికారంలోకి రాగానే అన్నింటినీ పూర్తి చేస్తామని నేతలు హామీనిచ్చారు. శానంపూడిలో ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బొందిలిపాలెంలోని అడవి పేరంటాలమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. చివరిగా మతుకుమల్లికి చేరుకొని గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. మతుకుమల్లిలో స్థానికులు పలు సమస్యలను ప్రస్తావించగా అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. శావల్యాపురంలో టీడీపీలోకి చేరిన మద్దినేని అనిల్, శానంపూడిలో టీడీపీలోకి చేరిన రేషన్ డీలర్ వంకాయలపాటి సూర్యనారాయణ, మతుకుమల్లిలో టీడీపీలోకి చేరిన మందా విజయరాజు, గుంజరి పోలేశ్వరరావు, మందా శ్యాంసన్ తదితరులకు నేతలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాసరావు, జనసేన వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త కొణిజేటి నాగశ్రీనురాయల్, టీడీపీ మండలాధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, జనసేన మండలాధ్యక్షులు అడపాల అనిల్‌కుమార్, టీడీపీ నాయకులు గడిపూడి విశ్వనాథం, యరమాసు కోటేశ్వరరావు, బొల్లా పేరయ్య, గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, చింతా గంగయ్య, ఒత్తుల వెంకటేశ్వర్లు, అమృతపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

కమనీయం.. సీతారాముల కల్యాణం

- వాడవాడలా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
- కల్యాణాన్ని తిలకించిన నారా లోకేశ్


కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నారా లోకేశ్


సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 17: సీతారాముల కల్యాణ వేడుకలతో భక్తకోటి పులకిం చింది. శ్రీరామ నవమి ఉత్సవాలను బుధవారం వాడవాడలా అత్యంత భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పానకం, వడపప్పు తీర్థ ప్రసాదాలుగా పంపిణీచేశారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరవపటాలం వద్ద వున్న రామాలయంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాజరయ్యారు. సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణోత్సవంలో పాల్గొ న్నారు. కష్టకాలంలో మనమందరం ఎలావుండాలో శ్రీరాముడు చూపించారని, ఆ మహనీయుని వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటే ఎలాంటి కష్టాలనుంచైనా బయట పడవచ్చని ఈ సందర్భంగా లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం ఏర్పడి ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. లోకేశ్ వెంట టీడీపీ నియోజక వర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, కూటమి నేతలు తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, జగ్గారపు శ్రీనివాసరావు, మునగపాటి మారుతీరావు, గోవాడ దుర్గారావు, మునగపాటి వెంకటేశ్వరరావు, తోట పార్థసారధి తదితరులు వున్నారు. అనంతరం జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏపీఎస్పీ బెటాలియన్స్ అడిషనల్ డీజీ అతుల్‌సింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ డీఐజీ-2 వెంకటేశ్వర్లు, ఆరవ పటాలం కమాండెంట్ వి.రత్నం, అడిషనల్ కమాండెంట్ రామకృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాతమంగళ గిరి సీతారామ స్వామి కోవెల, డాక్టర్ ఆంజనేయ కాలనీ, మెయిన్ బజారులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ లక్ష్మీ గణపతి కోదండ రామాలయం, భార్గవపేటలోని సీతారామ నామక్షేత్రం, గోలిలింగయ్య రామమందిరం, కుప్పురావు కాలనీ, శ్రీలక్ష్మీనరసింహ స్వామి కాలనీల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.

ప్రత్యేక రైళ్లకు గుంటూరు డివిజన్‌లో హాల్టింగ్‌లు

గుంటూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 18 నుంచి జూన్ 27 మధ్యన గుంటూరు మీదగా ప్రయాణించనున్న నెంబరు. 02863 హౌరా - యశ్వంత్‌పూర్ ప్రత్యేక రైలుకు గుంటూరు డివిజన్‌లో హాల్టింగ్‌లను కల్పిస్తూ రైల్వే శాఖ నోటిఫై చేసింది. ఈ రైలు గుంటూరుకు శుక్రవారం ఉదయం 8.20కి, నరసరావుపేటకు 9.05కి, మార్కాపురం రోడ్డుకు 10.35కి, గిద్దలూరుకు 11.35కి చేరుతుంది. అలానే నెంబరు. 02864 యశ్వంత్‌పూర్ - హౌరా వీక్లీ రైలు ఈ నెల 20 నుంచి జూన్ 29వ తేదీ మధ్యన ప్రతీ శనివారం బయలుదేరుతుంది. ఈ రైలు శనివారం మధ్యాహ్నం 1.19కి గిద్దలూరు, 2.10కి మార్కాపురం రోడ్డు, 3.29కి నరసరావుపేట, సాయంత్రం 5.25కి గుంటూరు చేరుకొంటుంది. అలానే నెంబరు. 02811 భువనేశ్వర్ - యశ్వంత్‌పూర్ రైలు ఆదివారం ఉదయం 8.35కి గుంటూరు, 9.20కి నరసరావుపేట, 11.20కి మార్కాపురం రోడ్డు, 12.20కి గిద్దలూరు చేరుకొంటుంది. నెంబరు. 02812 యశ్వంత్‌పూర్ - భువనేశ్వర్ రైలు ప్రతీ సోమవారం సాయంత్రం 4.05కి గిద్దలూరు, 5.04కి మార్కాపురం రోడ్డు, 6.29కి నరసరావుపేట, రాత్రి 7.20కి గుంటూరు చేరుకొంటుంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.15
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	132, 141, 152
చికెన్ విత్ స్కిన్	252.00
చికెన్ స్కిన్ లెస్	262.00


జగన్ పత్రికపై ఎస్ఐ భార్గవ్‌కు ఫిర్యాదు చేస్తున్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

జగన్ పత్రిక అసత్యపు వార్తలపై

క్రిమినల్ కేసు నమోదుచేయాలి

- ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్, ఏప్రిల్17: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబానికి చెందిన దినపత్రికలో తనపై అవాస్తవాలు, అభూత కల్పనలు, అసత్యాలతో రాసిన కథనంపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన నరేంద్రకుమార్ ఎస్ఐ బీ.భార్గవ్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు అందచేశారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ పత్రికలో గతంలోనూ తనపై అసత్య కథనాలు ప్రచురిస్తే కోర్టు నోటీసులు అందచేసినట్లు చెప్పారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పది నెలల కాలంలో తనపై ఆరోపణలు ఎందుకు నిరూపించ లేకపోయ్యారని ప్రశ్నించారు. భూకబ్జాలు చేశానని, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించానని, దేవాదాయ శాఖ భూములు ఆక్రమించానని చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా నిరూపించలేదని ధ్వజమెత్తారు. వైసీపీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఐదేళ్ల కాలంలో చేసిన అక్రమాలు, అవినీతిపై ప్రజా చార్జ్ షీట్ దాఖలు చేసినట్లు చెప్పారు. ఆయిన అవినీతిపై ఒక కథనం అయినా సాక్షిలో ప్రచురించారా అన్ని ప్రశ్నించారు. మంత్రులు అంబటి రాంబాబు వంటి వారు చేస్తున్న దురాగతాలు గురించి సాక్షిలో ఎందుకు ప్రచురించటం లేదని భారతీ రెడ్డిని నిలదీసారు. తనపై దుష్ప్రచారాలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన కింద వస్తాయని అన్నారు. భారతీరెడ్డి నుంచి ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరినట్లు నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి తాకిడికి

వృద్ధురాలి మృతి

వినుకొండ,ఏప్రిల్ 17: వేసవి తాకిడిని తట్టుకోలేక ఓ వృద్ధురాలు మృతిచెందిన సంఘటన వినుకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం చోటుచేసుకుంది. డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ పట్టణంలోని ఓబయ్యకాలనికి చెందిన కాకర్ల అంజమ్మ అనే వృద్ధురాలు నాలుగు రోజులుగా వినుకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో సంచరిస్తుందన్నారు. విజయవాడ ఆర్టీసీ బస్సు పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలపై ఆమె మృతి చెంది ఉండడాన్ని ప్రయాణికులు గుర్తించి తమకు సమాచారం అందించారన్నారు. వెంటనే తాము పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.



పులకించిన భద్రగిరి

భద్రగిరి పులకించింది.. భక్తకోటితో హోరెత్తింది. పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో బుధవారం సీతారాముల కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజాము నుంచే మొదలైన వేడుక మధ్యాహ్నం ముత్యాల తలంబ్రాలతో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరీ శాంతికుమారి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. డిప్యుటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పీఎస్ నరసింహ, హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఐజీ ఏవీ రంగనాథ్, టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, దేవనాథ రామానుజ జీయర్‌స్వామి తదితరులు తరలివచ్చి కల్యాణ వేడుకను తిలకించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో భద్రాచలం కోలాహలంగా మారింది. -భద్రాచలం

కన్నుల పండువగా సీతారాముల కల్యాణ వేడుక


జీలకర్రబెల్లంను భక్తులకు చూపుతున్న దృశ్యం


కల్యాణం వీక్షిస్తున్న మంత్రి సురేఖ, సీఎస్ శాంతికుమారి


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


స్వామివారి ఊరేగింపు


ద్వారకా తిరుమల దేవస్థానంవారి పట్టువస్త్రాలు


గౌతమీ నదిలో పుణ్య స్నానాలు



గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ నేతలు

జగన్నాటకానికి వడ్డెరలు చరమగీతం పాడాలి

● టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు

గుంటూరు, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తెరలేపిన జగన్నాటకానికి వడ్డెరులు చరమగీతం పాడాలని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు పిలుపునిచ్చారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోడి కత్తి డ్రామాలాగానే మరోమారు జగన్ గులకరాయి దాడి డ్రామా మొదలు పెట్టారని విమర్శించారు. నా బీసీలు, నా ఎస్సీలు అంటూనే జగన్‌రెడ్డి జనాలను నాశనం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో నిత్యం వడ్డెరులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు వైసీపీని చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. వైసీపీ సభలకు జనాలు రాక, డబ్బు ఆశ చూపి వడ్డెరలను తీసుకెళ్లి అక్రమంగా నిర్బంధించడం దుర్మార్గమన్నారు. బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ గులకరాయి డ్రామాలో బీసీ సామాజికవర్గానికి చెందిన వడ్డెర యువకుల్ని బలిపశువులు చేయాలనుకుంటున్నాడని విమర్శించారు. అధికారం కోల్పోతున్నానని తెలిసి కూడా జగన్ రెడ్డి క్రూరంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, డీజీపీ, సీపీలు సహకరిస్తున్నారని కొత్తగా గులకరాయి డ్రామా మొదలుపెట్టాడని ఎద్దేవా చేశారు. తెలిసీ తెలియని, మైనారిటీ తీరని వడ్డెర పిల్లలను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. సమావేశంలో ఉప్పుటూరి పేరయ్య, బత్తుల జాన్ సైదా, బత్తిన శంకర్, ఓర్సు శ్రీనివాసరావు, చంద్రగిరి బాబు, చెంబేటి మణికుమారి, చెంబేటి బాబు పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమ ఆర్వోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గుంటూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్యలక్ష్మి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. బుధవారం కలెక్టరేట్‌కు వచ్చిన మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ నాయకులు మన్నవ సుబ్బారావు, శ్రీరాం రాజీవ్ ఆనంద్ తదితరులు కలెక్టర్‌కు ఫిర్యాదుని అందజేశారు. ఈ నెల 9వ తేదీన పెదపలకలూరు చెక్ పోస్టు వద్ద అధికార పార్టీకి చెందిన ప్రచార సామాగ్రితో వస్తున్న వాహనాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేసి అనుమతి లేని ప్రచార సామాగ్రిని గుర్తించారని చెప్పారు. ఆ వాహనం హైదరాబాద్ నుంచి వస్తున్నట్లు, వైసీపీకి చెందిన ఆనందరావు అనే వ్యక్తి పేరుతో జెండాలు కొనుగోలు చేసినట్లు ఉందన్నారు. ఈ వ్యవహారాన్ని ఆర్వో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఆ వాహనాన్ని విడిపించి పంపించారని ఆరోపించారు. ఇప్పటికీ గుంటూరు పశ్చిమలో అనేక చోట్ల వైసీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఉన్నాయన్నారు. వాటిని తొలగించడం లేదన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపుల్లోనూ నిష్పాక్షికత లోపించిందన్నారు. వీటన్నింటి దృష్ట్యా ఆర్వోని తొలగించాలని కోరారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 17 : స్థానిక మారుతినగర్, మారుతి దేవాలయంలో స్వరరాగ సుధా ఆధ్వర్యంలో శ్రీరామనవమి పురస్కరించుకుని బుధవారం ఏర్పాటు చేసిన భక్తి సంగీత విభావరి సంగీత ప్రియులను ఆకట్టుకుంది. గాయకులు కేవీ సాయిబాబా శర్మ పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం ఆలయ కార్యదర్శి శ్రీనివాసరావు కళాకారులను ఘనంగా సత్కరించారు.

నా ఊపిరి ఉన్నంత వరకూ అమరావతిని టచ్ చేయలేరు

● టీడీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని

● నారీగళం చూస్తే జగన్‌కు వెన్నులో వణుకు పుడుతుంది: గల్లా

గుంటూరు, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): నా ఊపిరి ఉన్నంత వరకు అమరావతిని టచ్ చేయలేరు' అంటూ టీడీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తేల్చి చెప్పారు. నారిగళం చూస్తే జగన్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందని టీడీపీ గుంటూరు పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. గుంటూరులోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో బుధవారం జరిగిన 'నారీగళం' కార్యక్రమంలో పెమ్మసాని, గల్లా మాధవి, మాగంటి రూపా, నన్నూరి నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ నామినేషన్ రోజే ఎన్నికలు అయిపోవాలని, కూటమి గెలుపు ఖాయమైపోవాలని అన్నారు. మహిళలను మహాశక్తిగా గుర్తించిన పార్టీ తెలుగుదేశం, ఎన్టీఆర్ అని, చంద్రబాబు వారికి రక్షణగా నిలిచారని, ఇప్పుడు వారికి రాజకీయంగా భద్రత కల్పించాలంటే 'పొలిటికల్ సెన్సార్ బోర్డు' కావాలని అన్నారు. గల్లా మాధవి



'నారీగళం' కార్యక్రమంలో మాట్లాడుతున్న గల్లా మాధవి, పాల్గొన్న మహిళలు

మాట్లాడుతూ చంద్రబాబును గెలిపించుకునే బాధ్యత మహిళల మీదే ఉందన్నారు. జగన్‌రెడ్డికి నారిగళం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూపించాలన్నారు. తెలుగుదేశం, జనసేన అధికారంలోకి రాగానే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని, మహిళ అనుకుంటే ఎంతపనైనా, ఏ పనైనా సాధిస్తుందని చెప్పారు. అమరావతి మహిళా రైతులను ఎంత దారుణంగా హింసించారో యావత్ ప్రపంచం చూసి నివ్వెరపోయిందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పాదయాత్ర, దీక్ష శిబిరాలను నిర్వహించారని వారిని చూసి ప్రపంచం అండగా నిలుస్తుందని తెలిపారు. మాగుంట రూప మాట్లాడుతూ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత, స్త్రీ సంక్షేమం గురించి కృషి చేస్తోంది తెలుగుదేశం పార్టీనే అన్నారు. చంద్రబాబు నాయుడు శాసనసభకు తొలి మహిళా స్పీకరును అందించారన్నారు. ఎన్టీఆర్ మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పితే, రాష్ట్ర మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, జనసేన మహిళా నాయకురాలు కన్నా రజిని, జ్యోత్స్న తిరునగరి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.



'నారీగళం' కార్యక్రమంలో పాల్గొన్న పెమ్మసాని చంద్రశేఖర్ దంపతులు

కమనీయం.. సీతారాముల కల్యాణం

● వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

● భక్తులతో కిక్కిరిసిన రామాలయాలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 17 : నగరంలో శ్రీరామనవమి వేడుక లు వైభవంగా జరిగాయి. వాడవాడలా ఆధ్యాత్మిక వాతావరణం నెల కొంది. ఆలయాల్లో వేకువజాము నుంచే స్వామి మూల విరాట్‌కు అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా కొబ్బరి మట్టలు, అరటి బోదెలు, మామిడి తోరణాలు అలంకరించిన వేదికపై వేద పండితుల ఆధ్వర్యంలో దంపతులతో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయాలు కిక్కిరిశాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తులకు అన్నప్రసాద వితరణ, వడపప్పు, పానకం అందజేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కల్యాణంలో పాల్గొని, స్వామి వారికి దర్శించుకున్నారు.




రామనామ క్షేత్రంలో జరిగిన రాముల వారి కల్యాణం, పాల్గొన్న భక్తులు



బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం

● స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చక బృందం శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. హారతి అనంతరం విశేషంగా పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి శ్రీరామ పట్టాభిషేకంపై ప్రవచనం చేశారు.



కోరిటెపాడు శ్రీ కోదండ రామాలయంలో కల్యాణం జరుపుతున్న వేదపండితులు

● స్థానిక కోరిటెపాడు గాంధీ బొమ్మ సెంటర్ శ్రీ కోదండ రామాలయంలో బుధవారం ఉదయం స్వామి వారికి పంచామృతాల తో అభిషేకం, సహస్రనామా ర్చన తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేషంగా స్వామి వారు చందనాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవమి పురస్కరించుకొని ఎన్డీయే పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్డీయే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు దంపతులు కల్యాణ మహోత్సవంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ కొమ్మినేని శివకోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కిలారి ఆదినారాయణ, కార్యదర్శి కొమ్మినేని ప్రసాద్, సభ్యులు కే.కోటేశ్వరరావు, కే.నాగేశ్వరరావు, పి.శ్రీనివాస్, కిలారి రత్తయ్య, సీతారామయ్య పర్యవేక్షించారు.

● లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు.

● సంపత్‌నగర్ శ్రీ రామనామక్షేత్రంలో రాగం వెంకట లీలా సుందరి, మస్తాన్‌రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కల్యాణాన్ని విశేషంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

● బాబూరాజేంద్రప్రసాద్ కాలనీలోని మన రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు నిర్వహించారు. హారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది



కల్యాణంలో పాల్గొన్న గల్లా మాధవి, కమిటీ సభ్యులు




స్తంభాలగరువు శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మంగళ సూత్రాలను భక్తులకు చూపుతున్న పండితులు, పాల్గొన్న భక్తులు

వైభవంగా శ్రీరామ శోభాయాత్ర

● జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన నగరం

● పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 17 : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా గుంటూరు నగరంలో శ్రీరామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద శోభాయాత్రను హైకోర్టు న్యాయమూర్తి బొప్పుడి కృష్ణమోహన్ దంపతులు ప్రారంభించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలతో పాటు శ్రీరాముడు, ఆంజనేయస్వామి విగ్రహాలను రథోత్సవంలో ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధి, ఎన్డీయే అభ్యర్థి గల్లా మాధవి, బీజేపీ నాయకులు వల్లూరి జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, జనసేన నాయకుడు నేరళ్ల సురేష్, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, వైసీపీ నాయకుడు టీవీ రావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త తులసీ ధర్మచరణ్, బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, ఆర్డీవో శ్రీకర్, పశ్చిమ తహసీల్దార్ రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ప్రారంభమైన యాత్ర డీజే సౌండ్‌లు, నృత్యలతో వేడుకగా సాగింది. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ నినాదాలతో నగరం మార్మోగింది. శోభాయాత్ర లక్ష్మీపురం, శంకర్‌విలాస్, నాజ్ సెంటర్, ఓల్డ్ క్లబ్ రోడ్డు, బస్టాండ్, నందివెలుగు రోడ్డు, పాతగుంటూరు, బీఆర్ స్టేడియం, హిమని సెంటర్, కన్యకా పరమేశ్వరి గుడి, నల్లచెరువు, మిర్చియార్డు, నల్లపాడు, మల్లారెడ్డినగర్ వద్ద



రథోత్సవంలో సీతారాముల విగ్రహాలు



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

అయ్యప్ప స్వామి దేవాలయం వరకు జరిగింది. యాత్రలో దాదాపు 15 వేలకు పైగా ద్విచక్ర వాహనదారులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు కారంశెట్టి లోకేష్, బ్రహ్మారెడ్డి, అడపా ఫణీంద్ర, వేణుగోపాలరెడ్డి, తూనుగుంట్ల రాజేష్, పలువురు నాయకులు పర్యవేక్షించారు.



శోభాయాత్ర సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గుంటూరు కొవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న ముస్లిం మహిళలు

● గుంటూరు, ఏప్రిల్ 17: తండ్రికి ఇచ్చిన మాట కోసం రాజ్యాన్నే త్యజించిన గొప్ప పాలకుడు శ్రీరామ చంద్రుడని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైసీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. శ్రీరామనవమి పురస్కరించుకుని బృందావన్‌గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి బుధవారం శ్రీరామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శోభాయాత్రను మంత్రి రజిని ప్రారంభించారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పలువురు నాయకులున్నారు.

టీడీపీకి విశ్రాంత సైనికుల మద్దతు

● మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు మోటూరి

గుంటూరు, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): విశ్రాంత సైనికుల మద్దతు టీడీపీకేనని మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు మోటూరి శంకరరావు అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో మహా స్వాప్నికుడు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు తమ వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రాన్ని జగన్ అప్పుల పాలు చేశాడని, జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు. యువతను నిరుద్యోగులుగా మార్చి డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు చేశాడన్నారు. విశ్రాంత సైనికులు రాష్ట్రం మొత్తం తిరిగి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకట అప్పారావు, అన్నే రామారావు, బేజగం శ్రీనివాసరావు, బొబ్బిలి రామారావు పాల్గొన్నారు.



మహా స్వాప్నికుడు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మోటూరి శంకరరావు

కలెక్టరేట్‌లో పటిష్ట పోలీసు బందోబస్తు

గుంటూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గుంటూరు లోక్‌సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసినందున పటిష్ట పోలీసు బందోబస్తుని ఇక్కడ ఏర్పాటు చేశారు. ఆర్వో కార్యాలయం 100 మీటర్ల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయి. బుధవారం సాయంత్రం కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, డీఆర్వో పెద్ది రోజా ఆర్వో కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టరేట్ అంతటా బ్యారికేడింగ్ చేయాలని, గుర్తింపు కార్డులున్న ఉద్యోగులను మాత్రమే లోపలికి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతించాలన్నారు.

ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితిలో చేరిన సేవకుమార్

గుంటూరు, ఏప్రిల్ 17: సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్‌హెచ్‌వో) అధ్యక్షుడు డాక్టర్ తాతా సేవకుమార్ ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీలో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా వ్యవహరించిన ఆయన.. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఆప్ అధిష్ఠానం నిర్ణయించడంతో తీవ్ర అసంతృప్తికి గురై ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం బుధవారం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి తీర్థం పుచ్చుకున్నారు. తాను ఈ పార్టీ తరపున గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆయన తెలిపారు.

సనాతన ధర్మానికి ప్రతీక శ్రీరాముడు

● వేద సీడ్స్ ఈడీ తులసి ధర్మచరణ్

గుంటూరు, ఏప్రిల్ 17: సనాతన ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ధర్మం, అహింస, ప్రజాసేవా లక్షణాలను మనమందరం పునికి పుచ్చుకొని అనుసరించాలని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని శ్రీరామ ఉత్సవ సమితి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరాముని శోభాయాత్రలో ధర్మ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శోభాయాత్ర గత ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నారని, నేడు సప్తమ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరగటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ యాత్రలో పాల్గొనడం చాలా ఉత్సాహాన్ని ఇస్తుందని, మనమందరం రాముని సేవకులమని, ఆయన గొప్పతనాన్ని నలుమూలలా చాటి చెప్పేందుకు ఈ శోభాయాత్ర ఎంతో ఉపయోగపడుతుందన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న తులసీ ధర్మచరణ్ తదితరులు


ఇండియా కూటమితో సంక్షేమ ఫలాలు

● ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

గుంటూరు (తూర్పు), ఏప్రిల్ 17 : ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గుంటూరు పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ అన్నారు. ప్రచారంలో భాగంగా బుధవారం కూటమి నాయకులతో కలిసి నగరంలో గుజ్జన గుండ్ల, ఉద్యోగ నగర్, నేతాజీ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గెలుపునకు సహకరించాలని స్థానికులకు జంగాల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కోటా మాల్యాద్రి, మేడా హనుమంతురావు, అకిటి అరుణ్‌కుమార్, నాసర్‌జీ, రావుల అంజిబాబు, నళినికాంత్, ఆది నికల్సన్, జంగాల చైతన్య, అకిటి రామచంద్రుడు, కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్



ప్రత్తిపాడు ప్రజలది..

మళ్లీ.. మళ్లీ గెలిచారు


డాక్టర్ కోడెల శివప్రసాదరావు


కన్నా లక్ష్మీనారాయణ


ధూళిపాళ్ల నరేంద్ర


డాక్టర్ మాకినేని పెదరత్తయ్య

- వరుస విజయాలు.. వారి సొంతం
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో కోడెలదే రికార్డు
- ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక
- మిగిలిన ముగ్గురు ఐదుసార్లు..

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నికల రణక్షేత్రంలో వారికంటూ ఓ ప్రత్యేకత ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కువసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది రికార్డు సృష్టించారు. వరుస విజయాలను వారు సొంతం చేసుకున్నారు. నవ్య ఆంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆరుసార్లు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెదరత్తయ్య, ధూళి పాళ్ల నరేంద్ర వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి రికార్డు సృష్టించారు.

● డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలుగుదేశం ఆవిర్భావంతో ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కాంగ్రెస్, కాసు కుటుంబ కంచుకోట నరసరావుపేటను బద్దలుకొట్టారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అత్యధికసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన నేతగా కోడెల రికార్డు నెలకొల్పారు. 1983 ఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీచేసి కోడెల విజయం సాధించారు. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో కోడెల తన విజయయాత్రను కొనసాగించారు. వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కోడెల పలు మంత్రి పదవులను నిర్వహించారు. 2004, 2009 ఎన్నికల్లో నరసరావుపేట నుంచి పోటీ చేసి ఓటమిని చవిచూసిన కోడెల 2014 ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజక వర్గం నుంచి పోటీచేసి ఆరవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోడెల నవ్య ఆంధ్రప్రదేశ్‌కు తొలి స్పీకర్‌గా కోడెల పనిచేశారు. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి తిరిగి పోటీ చేసిన కోడెల ఓటమి చెందారు. ఆయన 2019 సెప్టెంబర్ నెలలో మృతిచెందారు. మొత్తం తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన కోడెల ఆరుసార్లు విజయం సాధిం చా రు. ఉమ్మడి గుంటూరు జి ల్లా లో తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసే అరుదైన అవకాశం ఒక్క కోడెలకు మాత్రమే దక్కింది. రెండు దశాబ్దాలపాటు ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాలను శాసించారు.

● మాజీ మంత్రి, సత్తెనపల్లి తెలుగుదేశం అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కూడా వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పెదకూరపాడు నియోజకవర్గం నుంచి కన్నా 1989, 1994, 1999, 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. వరుసగా ఐదోసారి విజయాన్ని సొంతం చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కన్నా పలు కీలక మంత్రి పదవులను అలంకరించారు. 2014లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తదుపరి కన్నా బీజేపీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా నరసరావుపేట పార్లమెంట్‌కు 2019లో పోటీ చేసిన కన్నా ఓటమి పాలయ్యారు. 2023లో తెలుగుదేశం పార్టీలో చేరిన కన్నా సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఏడోసారి 2024లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

● డాక్టర్ మాకినేని పెదరత్తయ్య తెలుగుదేశం ఆవిర్భావంతో రాజకీయాల్లోకి వచ్చారు. 1983లో ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి తొలిసారి పోటీచేసి గెలుపొందారు. ఆ తరువాత జరిగిన నాలుగు ఎన్నికల్లో కూడా వెనుదిరిగి చూడలేదు. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో విజయం సాధించిన రత్తయ్య జలవనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. 2004లో ఓటమి పాలయ్యారు. 2006లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో ప్రత్తిపాడు నియోజకవర్గంను ఎస్సీ రిజర్వ్ చేశారు. దీంతో రత్తయ్య ప్రత్తిపాడు నుంచి పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు.

● సంగం డెయిరీ ఛైర్మన్‌గా గుర్తింపు పొందిన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కూడా పొన్నూరు నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు విజయం సాధించారు. ఆయన తండ్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి కూడా ఇదే నియోజకవర్గంకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. కాగా వీరయ్య చౌదరి మరణంతో 1994లో జరిగిన ఎన్నికల్లో నరేంద్రకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం తెలుగుదేశం పార్టీ కల్పించింది. 1994, 1999, 2004, 2009, 2014 ఎన్నికల్లో వరుసగా ఐదుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 2019లో జరిగిన ఎన్నికల్లో పోటీచేసిన నరేంద్ర ఓటమిని చవిచూశారు. దీంతో అయనకు డబుల్ హ్యాట్రిక్ విజయం మిస్ అయింది. జరగనున్న ఎన్నికల్లో పొన్నూరు నుంచి టీడీపీ అభ్యర్థిగా నరేంద్ర ఏడోసారి బరిలోకి దిగారు.

విలక్షణ తీర్పు

- రాజకీయ చైతన్యం ప్రత్తిపాడు సొంతం
- తెలుగుదేశం ఆవిర్భావం నుంచి వరుసగా ఐదు సార్లు విజయం
- తొలి మంత్రిగా డాక్టర్ మాకినేని
- చివరిగా రావెల కిషోర్ బాబు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 17: విలక్షణ తీర్పుకు వేదికగా ఎప్పుడూ ప్రత్తిపాడు నిలుస్తుంది. ప్రత్తిపాడు ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం అయినప్పటికీ విద్యావంతులు, వివేకవంతులు ఎక్కువగా వున్న ప్రాంతం ఇది. విద్య, వైద్య, సామాజిక, ఆర్థిక రంగాలలో కాకుండా సాహిత్యానికి కూడా ఊతం ఇచ్చే ప్రాంతం ఇది. అలాంటి ఈ ప్రాంతంలో రాజకీయ చైతన్యం చాలా ఎక్కువగా వుంటుంది. మంచి చెడులను బేరీజు వేసుకుంటూ ఎప్పటి కప్పుడు ప్రజలు ఇస్తున్న తీర్పు ప్రత్యర్థులకు ఒక గుణపాఠంగా మెదులుతూనే వుంటుంది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు ఎనిమిది మండలాల పరిధిలో (కొన్ని గ్రామాలు మాత్రమే) వున్న ప్రత్తిపాడు నియోజవకర్గం తరువాత ఐదు మండలాలకు పరిమితమైంది. అప్పటి వరకు ఓసీ జనరల్ వున్న ప్రత్తిపాడు ఎస్సీలకు రిజర్వు అయింది. తొలి నుంచి రాజకీయ చైతన్యం కలిగిన ప్రత్తిపాడు నుండి ఇప్పటి వరకు ముగ్గురు మంత్రులుగా బాధ్యలు నిర్వహించారు. అయితే ముగ్గురూ కూడా పూర్తికాలం మంత్రిగా బాధ్యతలు నిర్వహించక పోవడం గమనార్హం. తొలి మంత్రి డాక్టర్ మాకినేని పెదరత్తయ్య. ఈయన తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుండి వరుసగా ఐదు పర్యాయాలు ప్రత్తిపాడు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రత్తయ్య నేతృత్వంలో ప్రత్తిపాడు అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారింది. అయితే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఆయన క్యాబినెట్‌లో భారీ నీటిపారుదల శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ మరణం తరువాత ఏర్పడిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో లక్ష్మీపార్వతి స్థాపించిన అన్న ఎన్టీఆర్ పార్టీకి మద్దతు తెలిపారు. దీంతో ఆరు నెలలకే ఆయన మంత్రి పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తరువాత కొంత కాలానికి మాకినేని తిరిగి చంద్రబాబు గూటికి చేరారు. ఆ తరువాత కూడా ప్రత్తిపాడు సీటును చంద్రబాబు నాయుడు మాకినేని పెదరత్తయ్యకే ఇవ్వడం జరిగింది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఎన్నికల్లో రావెల కిషోర్‌బాబుకు చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు లభించింది. విద్యావంతుడు అయిన రావెలకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినా ప్రజలకు చేరువ కాలేకపోయారు. ఆయనపై కార్యకర్తలలో వ్యతిరేకత రావడంతో ఆయన్ను మధ్యలోనే మంత్రి పదవి నుంచి చంద్రబాబు తప్పించారు. ఆ తరువాత పార్టీలు మారుతూ చివరిగా వైసీపీ గూటికి చేరారు. 2019లో జరిగిన ఎన్నికల్లో మేకతోటి సుచరిత ఎమ్మెల్యేగా గెలుపొందటంతో పాటు వైసీపీ ప్రభుత్వంలో తొలి మహిళా హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఎంతగానో ఆదరించిన ప్రత్తిపాడు ప్రజలను దూరం చేసుకోవడంతో పాటు వారి కుటుంబ సభ్యుల కారణంగా అపకీర్తిని మూట కట్టుకున్నారు. చివరికి నియోజకవర్గంలోనికి వచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయింది.

1952 నుంచి ఇప్పటివరకు ప్రత్తిపాడు నియోజకర్గంలో 14 సార్లు ఎన్నికలు జరిగాయి. 1952 తరువాత ప్రత్తిపాడు నియోజకవర్గం స్థానంలో పెదకాకాని నియోజకర్గం ఏర్పడింది. తిరిగి 1967 నుండి ప్రత్తిపాడు నియోజకర్గం యథావిధిగా వుంది. తొలి నుంచి కాకాని మండలంలో కొన్ని గ్రామాలు ప్రత్తిపాడు నియోజకవర్గంలో వుండేవి. తొలిగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తమ్మారెడ్డి కోటిరెడ్డి సీపీఐ అభ్యర్థి ఎం.శేషయ్యపై 900 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1967లో చిననాగాయ్య స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత రెండు పర్యాయాలు 1972, 78లలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చుక్కా పీటర్‌పాల్, కె.లక్ష్మీనారాయణలు విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత 1983 నుంచి వరుసగా జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ మాకినేని పెదరత్తయ్య ఐదు పర్యాయాలు వరుసగా విజయం సాధించారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున అప్పారావు, చుక్కా పీటర్‌పాల్, చేబ్రోలు హనుమయ్య, రాయపాటి శ్రీనివాస్ వంటి వారు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. కాంగ్రెస్ ప్రభంజనంలో కూడా ప్రత్తిపాడులో టీడీపీకి చెక్కు చెదరకుండా వుంది. అయితే 2004 జరిగిన ఎన్నికల్లో తొలిసారి డాక్టర్ మాకినేనికి పరాజయం ఎదురైంది. 25 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పార్టీ ఇక్కడ జెండాను ఎగురవేసింది. మాకినేని స్వగ్రామమైన ఏబీపాలెంకు చెందిన రావి వెంకటరమణ మాకినేని పెదరత్తయ్యపై 4924 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన నియోజకవర్గాల పునఃర్విభజనలో ప్రత్తిపాడు ఎస్సీలకు రిజర్వు కావడంతో కాంగ్రెస్ పార్టీ తరపున మేకతోటి సుచరిత, తెలుగుదేశం తరపున కందుకూరి వీరయ్య బరిలో దిగారు. కేవలం రెండు వేల మెజారిటీతో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సుచరిత విజయం సాధించారు. అయితే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత జగన్‌కు మద్దతునిస్తూ రాష్ట్రంలో 18 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. వారిలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కూడా వుంది. ఆ సందర్భంగా ఉప ఎన్నిక రావడం జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీ చేసిన సుచరిత ఇప్పటి వరకు ఏ అభ్యర్థి సాధించని మెజారిటీ(16781)ని సాధించింది. అంతలో రాష్ట్రం విడిపోవడం జరిగిన తరువాత జరిగిన తొలి ఎన్నికలో ప్రత్తిపాడు నుంచి రైల్వే అధికారి అయిన రావెల కిషోర్ బాబు తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి వైసీపీ అభ్యర్థి సుచరితపై 7405 ఓట్ల ఆదిక్యతతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో మేకతోటి సుచరిత గెలుపొందారు.

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున బూర్ల రామాంజనేయులు బరిలో నిలవగా, వైసీపీ తరుపున బలసాని కిరణ్ కుమార్ నిలిచారు. ఇరువురు కూడా నియోజకవర్గానికి కొత్త అభ్యర్థులే.

ప్రత్తిపాడు నియోజకవర్గ



ఓటర్లు మొత్తం:	2,64,156
పురుషులు :	1,27,634
స్త్రీలు:	1,36,494
ఇతరులు:	28

సామాజిక వర్గాల వారీగా

కమ్మ	68656
మాల	43681
మాదిగ	30543
తెలగ	32642
రెడ్డి	20000
యాదవ	18130
ముస్లిం	11000
వడ్డెర	4700
రజక	3180

నియోజకవర్గంలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు

సం.	విజేత	పార్టీ	ఓడిన అభ్యర్థి	పార్టీ	మెజారిటీ
1952	తమ్మారెడ్డి కోటిరెడ్డి	కాంగ్రెస్	ఎం శేషయ్య	సీపీఐ	900
1967	మన్నెం చిననాగయ్య	స్వతంత్ర	ఇసిఆర్ రామిరెడ్డి	స్వతంత్ర	2638
1972	చుక్కా పీటర్‌పాల్	కాంగ్రెస్	మన్నెం చిననాగయ్య	స్వతంత్ర	11409
1978	కే లక్ష్మీనారాయణ	కాంగ్రెస్	కె సదాశివరావు	జనతాపార్టీ	1258
1983	మాకినేని పెదరత్తయ్య	టీడీపీ	జివి అప్పారావు	కాంగ్రెస్	13394
1985	మాకినేని పెదరత్తయ్య	టీడీపీ	చుక్కాపీటర్‌పాల్	కాంగ్రెస్	10788
1989	మాకినేని పెదరత్తయ్య	టీడీపీ	జీవీ అప్పారావు	కాంగ్రెస్	2780
1994	మాకినేని పెదరత్తయ్య	టీడీపీ	చేబ్రోలు హనుమయ్య	కాంగ్రెస్	12979
1999	మాకినేని పెదరత్తయ్య	టీడీపీ	రాయపాటి శ్రీనివాస్	కాంగ్రెస్	11570
2004	రావి వెంకటరమణ	కాంగ్రెస్	మాకినేని పెదరత్తయ్య	టీడీపీ	4924
2009	మేకతోటి సుచరిత	కాంగ్రెస్	కందుకూరి వీరయ్య	టీడీపీ	2042
2012	మేకతోటి సుచరిత	వైసీపీ	కందుకుకూరి వీరయ్య	టీడీపీ	16781 (ఉపఎన్నిక)
2014	రావెల కిషోర్ బాబు	టీడీపీ	మేకతోటి సుచరిత	వైసీపీ	7405
2019	మేకతోటి సుచరిత	వైసీపీ	డొక్కా మాణిక్యవరప్రసాద్	టీడీపీ	7398

నేడు నారా లోకేశ్ నామినేషన్

- లోకేశ్ తరపున నామినేషన్ దాఖలు చేయనున్న ఉమ్మడి పార్టీల నేతలు
- తొలుత సీతారామస్వామి కోవెలలో ప్రత్యేక పూజలు
- భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించనున్న నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న నందం అబద్దయ్య, చిల్లపల్లి శ్రీనివాసరావు




మంగళగిరి, మంగళగిరి సిటీ, ఏప్రిల్17: టీడీపీ, జనసేన, బీజేపీ బలపరిచిన మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్ తరపున మూడు పార్టీల నేతలు గురువారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు విలేకర్లకు వివరాలు వెల్లడించారు. అబద్దయ్య మాట్లాడుతూ తొలుత గురువారం ఉదయం పాతమంగళగిరి సీతారామస్వామి కోవెలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా మిద్దె సెంటరు, వైష్ణవి కల్యాణ మండపం, పాతబస్టాండు మీదుగా ఎంటీఎంసీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి లోకేశ్ తరపున కూటమి నేతలు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పిస్తారని తెలిపారు. చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయిన అమరావతి రాజధాని రైతులు, నిరుద్యోగులు, చేనేత వర్గాల ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, మండల అధ్యక్షుడు తోట పార్థసారథి, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షుడు మునగపాటి వెంకట మారుతీరావు, ఆయా పార్టీ నేతలు జంజనం వెంకట సాంబశివరావు, శివనాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, షేక్ రియాజ్, అమరా సుబ్బారావు, వేమూరి మైనర్‌బాబు, గోవాడ దుర్గారావు, మల్లవరపు వెంకట్, దాసరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలోనూ కుప్పం సంప్రదాయమే!

కుప్పం సంప్రదాయమే ఇకపై మంగళగిరిలో కూడ అమలుచేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నిర్ణయించారు. మంగళగిరిని తన సొంత నియోజకవర్గంగా భావిస్తున్న లోకేశ్.. నామినేషన్ వేసే వ్యవహారంలోనూ తన తండ్రి చంద్రబాబునాయుడు బాటలోనే పయనించాలని తీర్మానించుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు తరపున స్థానిక పార్టీ నాయకుల ఆధ్వర్యంలోనే నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం ఓ ఆనవాయితీగా కొనసాగుతూ వస్తుంది. అదే సంప్రదాయాన్ని లోకేశ్ కూడ అనుసరించనున్నారు. మధ్యాహ్నం 2:34 నిమిషాలకు ఎంటీఎంసి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను కూటమి నాయకులు సమర్పిస్తారు. ఈ ఘట్టానికి తనతోపాటు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ నేతృత్వం వహిస్తారని అబద్దయ్య తెలిపారు.

ఇచ్చట ఓట్లు అమ్మబడవు..





కాకుమానువారితోట ఐదో లైనులోని యానాదికాలనీలో తమ నివాస గృహాల వద్ద ఓట్లు అమ్మబడవు అంటూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు

జమిలి షెడ్యూల్ నేడే

- నేటి నుంచి నామినేషన్ల కోలాహలం
- కలెక్టరేట్‌లో పటిష్ట పోలీసు బందోబస్తు
- నిబంధనలు పాటించాలన్న జిల్లా ఎన్నికల అధికారి



కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన జేసీ

గుంటూరు(ఆంధ్రజ్యోతి)/గుంటూరు సిటీ, ఏప్రిల్ 17: జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, గుంటూరు లోక్‌సభ స్థానానికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. జమిలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నోటిఫికేషన్ విడుదల అనంతరం గురువారం నుంచి 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. ఒక్కొక్క అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్ దాఖలు చేయవచ్చని తెలిపారు. ఫార్మ్-26లో కొద్ది మార్పులు జరిగాయని అభ్యర్థులు గమనించి నామినేషన్ దాఖలు చేయాలన్నారు. లోక్‌సభకు సంబంధించి కలెక్టర్ ఛాంబర్‌లో రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. అలాగే అసెంబ్లీ స్థానాలకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని ఆర్‌వో కార్యాలయాల్లో నామినేషన్లు సమర్పించాలన్నారు. నోటిపై చేసిన కార్యాలయాల్లో మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ అనుమతించిన రూట్‌లోనే ర్యాలీలు నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చేవారు ఎన్నికల నిబంధనలు తప్పకుండ పాటించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే కేంద్రానికి 100 మీటర్ల లోపల కేవలం ఐదుగురికి, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉందన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో భద్రపరిచినట్లు తెలిపారు. జిల్లాలో 1915 పోలింగ్ కేంద్రాలకు 13800 మంది సిబ్బందిని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 29వ తేది నామినేషన్ ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామన్నారు. దివ్యాంగులకు, 85 సంవత్సరాలు దాటిన వారిని బీఎల్‌వోలు గుర్తించి, ఫామ్-12 డీ అందించిన వారికి మాత్రమే బ్యాలెట్ ఓటు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటి వరకు రూ.2,19,14,430ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేశామన్నారు. 63 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 370 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని, ఈ కేంద్రాలపై వెబ్ క్యాస్టింగ్‌తో ప్రత్యేకంగా అదనపు భద్రత కల్పిస్తామన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా 238 అప్లికేషన్స్ వస్తే 100 నిమిషాల లోపు, ఏడు కేసులు 100 నిమిషాలపైబడి పరిష్కరించామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, డీఆర్వో పెద్ది రోజా, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు చిరతనగండ్ల వాసు, రాచమల్లు భాస్కరరావు, వై కృష్ణకాంత్, కంచర్ల శివరామయ్య, అత్తోట జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

● కలెక్టరేట్‌లోని గుంటూరు లోక్‌సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాట్లను కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీఆర్వో పెద్ది రోజా పరిశీలించారు. కలెక్టరేట్ అంతటా బ్యారికేడింగ్ చేయాలని, గుర్తింపు కార్డు లున్న ఉద్యోగులను మాత్రమే లోపలికి అనుమతిం చాలని కలెక్టర్ పోలీసులకు స్పష్టం చేశారు. అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతించాలని సూచించారు.

నామినేషన్లు షురూ

- ఒక అభ్యర్థి రెండు స్థానాల్లో మాత్రమే పోటీకి అవకాశం



గుంటూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ/శాసనసభ స్థానాల్లో రెండు చోట్ల మాత్రమే ఒక అభ్యర్థి పోటీ చేసేందుకు అవకాశం ఉంటుంది. అంతకుమించి పోటీ చేయడానికి అనుమతి లేదు. పోటీ చేసే అభ్యర్థులు పార్లమెంటుకు రూ.25,000, అసెంబ్లీకి రూ.10,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సి, ఎస్టి అభ్యర్థులు దీనిలో 50 శాతం చెల్లిస్తే సరిపోతుంది. అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురాలి. పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థులు ఫారమ్ 2ఏ, అసెంబ్లీకి పోటీ చేసేవారు ఫారమ్ 2బిలో దరఖాస్తు చేయాలి. నామినేషన్లను ఆర్‌ఓ/సంబంధిత ఏఆర్‌ఓకు మాత్రమే సమర్పించాలి. అభ్యర్థి తన నామినేషన్‌ను నేరుగా/తన ప్రపోజర్ ద్వారా సమర్పించవచ్చు. అభ్యర్థి నామినేషన్‌తో పాటు తమ పేరిట కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించాలి. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఒక హెల్ప్ డెస్కుని ప్రతీ చోటా ఏర్పాటు చేశారు. సువిధ యాప్ ద్వారా నామినేషన్లను దాఖలు చేసే అవకాశం ఉన్నప్పటికీ, వాటి కాపీలను భౌతికంగా ఆర్‌ఓకు అందజేయాల్సి ఉంటుంది. ఫారమ్-26 ద్వారా అభ్యర్థి తన అఫడవిట్‌ను సమర్పించాలి. ఫారమ్ 26 స్టాంప్ పేపర్ యొక్క విలువ రూ. 10 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. భౌతిక స్టాంప్ పేపర్ అందుబాటులో లేకుంటే ఈ-స్టాంప్ కూడా ఉపయోగించవచ్చు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచీ, ఖర్చు అతని ఖాతాలో లెక్కించడం జరుగుతుంది. పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను సైతం అభ్యర్థి ఖాతాలో లెక్కించడం జరుగుతుంది.

ఎన్నికల ప్రక్రియ షెడ్యూలు, ముఖ్యమైన తేదీలు

- గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసే తేదీ: 18 ఏప్రిల్ 2024 (గురువారం)
- గెజిట్ నోటిఫికేషన్ జారీ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది.
- నామినేషన్లు వేయడానికి చివరి తేదీ: 25 ఏప్రిల్ 2024 (గురువారం)
- నామినేషన్ల పరిశీలన తేదీ: 26 ఏప్రిల్ 2024 (శుక్రవారం)
- అభ్యర్థుల ఉపసంహరణకు చివరి తేదీ: 29 ఏప్రిల్ 2024 (సోమవారం)
- పోల్ తేదీ: 13 మే 2024 (సోమవారం)
- కౌంటింగ్ తేదీ : 04 జూన్ 2024 (మంగళవారం)

ప్రజాసంక్షేమమే టీడీపీ ధ్యేయం

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు



పాలపర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బూర్ల రామాంజనేయులు

పెదనందిపాడు, ఏప్రిల్ 17 : ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు అన్నారు. మండల పరిధిలోని పాలపర్రు ఎస్సీ కాలనీలో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ, ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, ప్రగతి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ప్రజాస్వామ్య పరిరక్షణకై కృషి చేస్తానన్నారు. పాలపర్రులో ఎస్సీ కాలనీవాసులు స్వాగతం పలికారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, హోసన్నా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జిల్లా బీసీ నాయకులు అద్దంకి శివన్నారాయణను పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కన్నా రవిదేవరాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పెంట్యాల శ్రీధర్, నాయకులు అన్నలదాసు రమేష్, రవి, సుశీల్, అమరేశ్వరరావు, రాజేశ్వరరావు, పరిశుద్ధరావు, మంచికలపూడి కుమార్‌స్వామి, పోపూరి సుధీర్, తేళ్ళ రాజశేఖర్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

వైసీపీ రౌడీ మూకల దాడిలో గాయపడిన నియోజకవర్గ బీసీ నేత కల్వకూరి వెంకట్రావు, కుటుంబసభ్యులను బుధవారం రామాంజనేయులు పరామర్శించారు. దాడికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు టీడీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, మాజీ సర్పంచుల సంఘ అధ్యక్షుడు మాదినేని శౌరిబాబు, గ్రామ అధ్యక్షుడు బండి నాగబాబు, రావి శివరామకృష్ణయ్య, సంగం డెయిరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు, నాయకులు పాటిబండ్ల మురళి, కన్నెగంటి చలమయ్య, సందిరెడ్డి ఉమా, బండి వాసు, గింజుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సానుభూతి కోసం జగన్ గులకరాయి డ్రామా

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
● లోకేశ్ సమక్షంలో టీడీపీలోకి 220 మంది చేరిక
● పార్టీలో చేరిన 9 మంది వలంటీర్లు



దుగ్గిరాల యార్డు మాజీ చైర్మన్ కొందూరి ముత్తయ్యను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న నారా లోకేశ్

మంగళగిరి, ఏప్రిల్ 17: కోడికత్తి ఘటన తరువాత సొంత బాబాయిని చంపి సానుభూతి పొందిన జగన్.. ఇప్పుడు గులకరాయి డ్రామాకు తెర తీశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. ఈ గులకరాయి డ్రామాలో ఎవరిని బలి ఇస్తారోనని అందరూ భయపడుతున్నారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన 220 మంది బుధవారం ఉండవల్లిలోని నివాసంలో యువనేత లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికీ లోకేశ్ పసుపు కండువాలను కప్పి సాదరం గా ఆహ్వానించారు. దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కొందూరి ముత్తయ్య, ఆయన సతీమణి, శృంగారపురం సర్పంచ్ కొండూరు సంధ్యా రాణితోపాటు 50 మంది, మంగళగిరి 27వ వార్డుకు చెందిన ఎస్కే నాగుర్ వలి, ఎస్కే హకీం ఆధ్వర్యంలో 50మంది మైనార్టీలు, మాదిగాని గురునాథం ఆధ్వర్యంలో వంద మంది, మంచికలపూడి నుంచి అద్దెపల్లి జయరాజు, పెరవలి గాంధీ, కసుకుర్తి గోవిందరావు, యార్లగడ్డ శ్రీనివాస్, ముత్తే సురేష్ ఆధ్వర్యంలో 20మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముత్తయ్య టీడీపీలో చేరడంతో దుగ్గిరాల మండలంలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ సీఎం జగన్‌కు శవ రాజకీయాలు మాత్రమే తెలుసునన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు జైల్లో పెట్టినా ఒక్క హింసాత్మక ఘటన కూడా చోటు చేసుకోలేదని, జగన్ మాదిరిగా తమకు నీచ రాజకీయాలు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.



నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన వలంటీర్లు

వలంటీర్ల భవిష్యత్తుకు భద్రత కల్పిస్తాం

వలంటీర్ల వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని, వారి భవిష్యత్తుకు భద్రత కల్పిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సారథ్యంలో తమ భవిష్యత్తు బాగుంటుందని నమ్మిన 9మంది వలంటీర్లు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో వలంటీర్లకు యువనేత నారా లోకేశ్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళగిరిలో వైసీపీ నాయకులు వలంటీర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించి పార్టీ పనులకు ఉపయోగిస్తున్న తరుణంలో పట్టణానికి చెందిన వలంటీర్లు టీడీపీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ వలంటీర్ల వేతనాలు రెట్టింపు చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కేవలం పింఛన్ల పంపిణీనే కాకుండా ఇతర సంక్షేమ పథకాలను కూడా రాబోయే రోజుల్లో వలంటీర్ల ద్వారా అందిస్తామని తెలిపారు. పలువురు వలంటీర్లు మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన తమకు చంద్రబాబు నేతృత్వంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని అభిలషించారు. టీడీపీలో చేరిన వలంటీర్లలో గొర్రెముచ్చు ఫ్రాన్సిస్, మల్లవరపు లక్ష్మీప్రియ, కోలా ప్రకాష్, పెనుమాక బాలశౌరీ, ప్రదీప్, చిన్న పోతుల శ్రీకాంత్, కర్రి త్రివేణి, కన్నా నాగరాజు, కట్టా రమ్యకృష్ణ తదితరులున్నారు.

అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం



సీతానగరంలో సీతారాముల కల్యాణమహోత్సవం

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 17: ఎంటీఎంసీ పరిధిలోని సీతానగరంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఉపాలయం శ్రీమద్విరాంజనేయ సమేత శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఆలయ ఈవో కేఎస్ రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. రాష్ట్ర దేవదాయ, ధర్మదాయశాఖ కమిషనర్ ఎస్ శ్రీరామసత్యనారాయణ దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమం లో అర్చకులు సత్యకుమార్, శ్రీనివాసాచార్యులు, సుప్రకాష్‌శర్మ, ఏఈవో శేఖర్, ఈఈ ఎల్ రమ, ఏఈవో జంగం శ్రీనివాసరావు పర్యవేక్షకులు హేమ దుర్గాంబ, కె.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అలాగే విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళశాసనాలతో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న జీయర్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే ఉండవల్లి కరకట్ట వెంబడి ఉన్న ఇస్కాన్ మందిరంలో అధ్యక్షుడు చక్రధరిదాస్ ఆధ్వర్యంలో సీతారామ కల్యాణం, ప్రవచనాలు, సంకీర్తన తీర్థప్రసాద వినియోగం జరిగాయి.

దుగ్గిరాల, ఏప్రిల్ 17: మండలంలోని పలుగ్రామాల్లోని శ్రీసీతారాములవారి ఆలయాలు, శ్రీఆంజనేయస్వామివారి ఆలయాలతోపాటు, పలు వైష్ణవాలయాల్లో శ్రీసీతారాముల కల్యాణోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. దీపస్తంభం శ్రీరాములవారి రూపంగా ప్రత్యేకతను సంతరించుకున్న వీర్లపాలెం శ్రీరామమందిరంలో అత్యంత వైభవంగా కల్యాణోత్సవం జరిపారు. తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం శ్రీసీతారాములవారి చిత్రపటాన్ని గ్రామవీధుల్లో ప్రతిగడప ముందు ఆగి, స్వామివారి కల్యాణోత్సవానికి ఆహ్వానించగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు స్వామివారి కల్యాణోత్సవానికి వినియోగించిన తలంబ్రాలతోపాటు తీర్థప్రసాదాలను అందించారు. దుగ్గిరాల శ్రీచెన్నకేశవస్వామి వారి ఆలయం, రజకపాలెం శ్రీకోదండరామస్వామివారి ఆలయం, పెదపాలెం శ్రీకోదండ రామస్వామి వారి ఆలయంతోపాటు పలుగ్రామాల్లోనూ రామాలయాల్లో శ్రీసీతారాముల వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.



స్వామివార్లకు పట్టు వస్త్రాలు తెస్తున్న దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ

రెండో భద్రాద్రిలో కన్నుల పండుగలా కల్యాణం

ప్రత్తిపాడు, ఏప్రిల్ 17: రెండో భద్రాద్రిగా పేరొందిన యనమదల సీతారామస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. దేవాలయం వద్ద ఉన్న కల్యాణ మండపం చుట్టూ ప్రత్యేకంగా వేసిన తాటాకు పందిరిలో వేద మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగింది. భద్రాచలంలో ఏ రీతిలో కల్యాణం జరుగుతుందో అదేవిధంగా ఇక్కడ నిర్వహించడం పూర్వం నుంచి జరుగుతుంది. ఈ సందర్భంగా దేవాలయం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. అలాగే ప్రత్తిపాడు మండలంలోని దేవాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు.

కాకుమాను, ఏప్రిల్ 17: మండల వ్యాప్తంగా బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. కాకుమాను కోదండ రామాలయంలో స్వామి వార్ల మూల విరాట్‌లకు పంచామృత అభిషేకాల అనంతరం స్వామి వారి మూలవిరాట్‌లను వేదికపై ప్రతిష్ఠించి కల్యాణ క్రతువును అర్చకులు నిర్వహించారు. కోతివానిపాలెం, కొల్లిమర్ల, తదితర గ్రామాలలోని రామాలయాల్లో కల్యాణోత్సవాలు నయనందకరంగా జరిగాయి. సాయంత్రం ఉత్సవమూర్తుల గ్రామోత్సవం జరిగింది.

తుళ్లూరు, ఏప్రిల్ 17: మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు వైభంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణం మహోత్సవం చూడటానికి రామాలయాలకు ఎండను సైతం లెక్క చేయకుండా భక్తులు తరలివచ్చారు. రాజధాని అమరావతి నిలబడాలని ఆలయాల్లో రాములోరికి పూజలు నిర్వహించారు. తుళ్లూరు హరిజనవాడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 17: మండల వ్యాప్త గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. గ్రామాల్లోని రామమందిరాలను రంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. చమళ్ళమూడి, పుల్లడిగుంట, వట్టిచెరుకూరు, పల్లపాడు, ముట్లూరు, లేమల్లెపాడు, అనంతవర్పాడు గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాలను ఆయా దేవాలయాల పూజరులు నిర్వహించారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

● గుంటూరు పార్లమెంట్ ఇండియా కూటమి సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్



మాట్లాడుతున్న గుంటూరు పార్లమెంట్ ఇండియా కూటమి సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

తాడేపల్లి, ఏప్రిల్ 17: పదేళ్ళ కాలంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో జీడీపీ రేటు పాతాళంలోకి పడిపోయిందని గుంటూరు పార్లమెంట్ ఇండియా కూటమి సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణం నులకపేట, రామయ్య కాలనీ, ప్రకాష్‌నగర్, డోలాస్‌నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ బ్రహ్మానందపురం కాలనీల్లో ఇండియా కూటమి అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. మంగళగిరి అసెంబ్లీ ఇండియా కూటమి సీపీఎం అభ్యర్థి జొన్నా శివశంకర్‌తో కలిసి జంగాల అజయ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ముందుగా ప్రచార కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు దర్శనపు శామ్యూల్, సీపీఎం నాయకులు వేముల దుర్గారావు జెండా ఊపి ప్రారంభించారు. భారతదేశంలో అంబేద్కర్ రాజ్యాంగం రక్షించబడాలంటే, అమరావతి రాజధానిగా ఉండాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, చిన్ని తిరుపతయ్య, మేడ హనుమంతరావు, జంగాల చైతన్య, ఆకిటి అరుణకుమార్, జాలాది జాన్‌బాబు, తుడిమెల్ల వెంకటయ్య, మానికొండ డాంగే, షేక్ బాషా, నరసింహరావు, వి.కృష్ణయ్య, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, దుర్గారావు, బూరుగ వెంకటేశ్వరరావు, కొట్టే కరుణాకర్, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, యస్ గిరిజ, శౌరి బర్త్లోలం, వై నరసింహులు, డీ చిన దుర్గారావు, వీ శాస్త్రి, కె.బాబూరావు, కే మేరి, డీవీ భాస్కర్‌రెడ్డి, షేక్ బాషా, సీహెచ్ సుశీల, తులశమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

● అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ విమలక్క



కొల్లా వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విమలక్క

పెదనందిపాడు, ఏప్రిల్ 17: ఉద్యమాలతోనే ఎన్నో సమస్యలు పరిష్కారమయ్యాయని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ విమలక్క అన్నారు. ఏపీ రైతు కూలీ సంఘం, కార్మిక సంఘాల సమైక్య ప్రగతిశీల మహిళా సంఘ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా, ప్రజా ఎజెండాను చాటుతూ నిర్వహిస్తున్న జనచైతన్య యాత్ర బుధవారం పెదనందిపాడుకు చేరింది. స్వాతంత్ర్య సమరయోధులు మాజీ ఎంపీ కొల్లా వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ దేశంలో అధికారం, సంపద ఒకరిద్దరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతూ కార్పొరేట్ కబంద హస్తాల్లో బందీ అయ్యిందన్నారు. కేంద్రం రూ.115లక్షల కోట్ల రుణభారాన్ని మన నెత్తిన రుద్దిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక సంక్షేమ పథకాలను కుదిస్తుందన్నారు. అనంతరం నేడు రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీల అమలు తీరును వివరిస్తూ విమలక్క బృందం గేయరూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుకూలీ సంఘ ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, గంగా రత్నం, కరీంబాషా, మన్సూర్, డాక్టర్ కొల్లా అమర్, కొల్లా రామన్, ప్రగతిశీల మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కండువా కప్పుకున్న శివప్రసాద్

ప్రత్తిపాడు, ఏప్రిల్ 17: తెలుగుదేశం పార్టీ యువనేత లోకేశ్ సమక్షంలో ప్రత్తిపాడు వైసీపీ నాయకుడు కమ్మా శివప్రసాద్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ప్రత్తిపాడు పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణతో పాటు పార్టీలోకి వచ్చిన స్థానిక నాయకులు బుధవారం యువనేత సమక్షంలో పార్టీలో చేరారు. రావి వెంకటరమణ ప్రత్తిపాడు నాయకులను లోకేశ్‌కు పరిచయం చేశారు.

కాలువలో ఈతకు వెళ్లిన విద్యార్థి మృతి

మేడికొండూరు, ఏప్రిల్ 17: కాలువలో ఈతకు వెళ్లిన విద్యార్థి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పేరేచర్లలో బుధవారం జరిగింది. మేడికొండూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బాపట్ల పట్టణానికి చెందిన ఇంకొల్లు నాగేశ్వరరావు కుమారుడు కార్తీక్ (20) మేడికొండూరు మండలం డోకిపర్రు సమీపంలోని యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలోనే హాస్టల్‌లో ఉంటూ బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం శ్రీరామ నవమి సెలవు దినం కావడంతో తన సహచరులతో కలిసి గుడికి వెళ్ళొస్తానని చెప్పి బయటకు వచ్చారు. వీరందరూ కలసి పేరేచర్ల గ్రామ శివారులోని గుంటూరు బ్రాంచ్ కాలువ వద్దకు వెళ్లి ఈతకు దిగారు. కాలువలో ఈతకు దిగిన కార్తీక్ నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి గల్లంతయ్యాడు. అతనితోపాటు వచ్చిన స్నేహితులు కార్తీక్ కాలవలో గల్లంతయిన విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో హుటాహుటిన మేడికొండూరు సీఐ జయకుమార్ తన సిబ్బందితో కలసి గల్లంతయిన కార్తీక్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రానికి అదే కాలువలో కొంత దూరం కొట్టుకు వెళ్లిన కార్తీక్ మృతదేహాన్ని స్థానికుల సాయంతో వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. మేడికొండూరు సీఐ జయకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ ప్రభుత్వంలోనే మైనార్టీలకు న్యాయం



రాయపూడిలో టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తున్న అబ్దుల్ గని, నాయకులు

తుళ్లూరు, ఏప్రిల్ 17: టీడీపీ ప్రభుత్వంలోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందని గుంటూరు పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గని అన్నారు. బుధవారం మండలపరిధిలోని రాయపూడి గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మైనార్టీల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఆర్థికంగా, సామాజికంగానూ, విద్యాపరంగానూ ఉన్నతమైన స్థానాలకు టీడీపీ ప్రభుత్వంలో మైనార్టీలు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ మాజీ ఎంపీపీ రిజ్వానా, తుళ్లూరు మండల ఉపాధ్యక్షుడు సాహెబ్ జాబ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి కోకిల సుభాని, గ్రామ ముస్లిం పెద్దలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా లోకేశ్ నామినేషన్‌కు తరలిరండి

● రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన



సమావేశంలో మాట్లాడుతున్న దానబోయిన సుందరరావుయాదవ్

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 17: మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థిగా జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావుయాదవ్ పిలుపునిచ్చారు. తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువనేత నారా లోకేశ్ నామినేషన్ కార్యక్రమం మంగళగిరి సీతారామకోవెల నుంచి ఎంటీఎంసీ కార్యాలయం వరకు ర్యాలీగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి డీల్లీ రామారావు, నాయకులు కొయ్యగూర మల్లేశ్వరరావు, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు చాంద్ బాషా, తాడిబోయిన గోపి, తాడిబోయిన భాస్కర్, తాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సూపర్-6 పథకాలపై ప్రచారం చేస్తున్న కూటమి నేతలు

సూపర్ సిక్స్ పథకాలతో భవిష్యత్తుకు గ్యారెంటీ

● తమ్మిశెట్టి జానకీదేవి

మంగళగిరి, ఏప్రిల్ 17: సూపర్-6 పథ కాలతో అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఏర్పడుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. పట్టణంలోని 8, 9 వార్డులలో బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు సూపర్-6 పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన నష్టాలను వివరిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కలిగే మేలును వివరించారు. ఈ సందర్భంగా జానకీదేవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బడుగు, బలహీన వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన దాదాపు 120 సంక్షేమ పథకాలను రద్దు చేశారని మండిపడ్డారు. రాష్ట్ర సుభిక్షంగా ఉండాలన్నా, సంక్షేమ పథకాలు పేదల దరిచేరాలన్నా రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కూటమి బలపరిచిన మంగళగిరి అసెంబ్లీ నారా లోకేశ్ తరపున టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు గురువారం నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ప్రజలందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు దామర్ల రాజు, తోట పార్థసారధి, కూటమి నేతలు గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, గుత్తికొండ ధనుంజయరావు, వాకా మాధవరావు, అనుముల శ్రీనివాసరావు, కొండవీటి రామకోటేశ్వరరావు, తిరుమలశెట్టి హనుమంతరావు, పేరం శ్రీనివాసరావు, రామనాథం అయ్యప్ప, కొటికలపూడి కృష్ణమూర్తి, అక్కల హరిబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుత్తికొండ ధనుంజయరావు

మళ్లీ జగన్ గెలిస్తే ప్రజల ఆస్తులు స్వాహా

● గుత్తికొండ ధనుంజయరావు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 17: ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నట్టేటా ముంచిన జగన్‌కు మరోమారు అవకాశమిస్తే ప్రజల ఆస్తులను కూడా స్వాహా చేస్తాడని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో బుధవారం రాత్రి బూత్ కమిటీ కన్వీనర్లు, గృహ సారధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. జగన్ భూదాహానికి అంతే లేదన్నారు. ప్రజల ఆస్తులు కొట్టేయడమే లక్ష్యంగా ల్యాండ్ టైటిలింగ్ డీడ్ యాక్టును తీసుకువచ్చారని, ఈ చట్టం కారణంగా కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం గ్రామంలో పాల సుబ్బారావు అనే చేనేత కుటుంబం బలవన్మరణానికి పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. మంగళగిరిలో నారా లోకేశ్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు వంగర రమేష్, కారంపూడి అంకమ్మరావు, పడవల మహేష్, తోకల బాలాజీ, చిలకా శ్రీధర్, మల్లికార్జున, దుర్గాప్రసాద్, రాజారావు, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో వైసీపీ నాయకుల కుమ్ములాట

తాడికొండ, ఏప్రిల్ 17: తాడికొండ వైసీపీ నాయకులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. తాడికొండలోని వైసీపీలో రెండు వర్గాలు ఉన్నాయి. ఎప్పటి నుంచో రెండు వర్గాల్లోని వారికి మాటలు యుద్ధం జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో ఎన్నికల దగ్గర పడుతున్న వేళ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకతోటి సుచరిత కుమారుడు హర్షిత్‌బాబు తాడికొండలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాగా ఎంపీటీసీ రెండో సెగ్మెంట్‌కు సంబంధించిన వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉంది. వైసీపీ నాయకుల పరిధిలోని వార్డుల్లో ప్రచారానికి తీసుకువెళ్తున్నారు. అయితే రెండో సెగ్మెంట్ ఎంపీటీసీ షేక్ హబీదా తన సెగ్మెంట్‌లోని 3 వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేయటానికి షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాడికొండలోని పార్కులో ఇరువర్గాలకు చెందిన వైసీపీ నాయకులు కూర్చోని ఉన్నారు. దీంతో ఎంపీటీసీ భర్త షేక్ మస్తాన్‌కు మరో వర్గంలోని మైనార్టీ నాయకుడు మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహణలో మాటామాటా పెరిగింది. తను ఉండే వార్డుల్లో ప్రచారం చేయటానికి వీల్లేదని రెచ్చగొట్టే విధంగా మాట్లాడటంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఎంపీటీసీ భర్తపై మరో వైసీపీ మైనార్టీ నాయకుడు దాడి చేశాడు. దాడిలో షేక్ మస్తాన్ చొక్కా చిరిగిపోయింది. అక్కడే ఉన్న వైసీపీ శ్రేణులు వారి మధ్య జరుగుతున్న వివాదాన్ని అడ్డుకున్నారు. వివాదం అనంతరం షేక్ మస్తాన్ సంఘటన స్థలం నుంచి వెళ్లిపోయాడు. తనపై దాడి చేసిన వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయటానికి సిద్ధపడ్డారు.

ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు సహకరించండి

● ప్రత్యేక సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి రూరల్, ఏప్రిల్ 17: తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు ముస్లింలు సహకరించాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముస్లిం మైనార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తెనాలిలో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి పార్టీల నాయకత్వంతో ముస్లింలకు మంచి జరుగుతుందన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు ఏవిధంగా మంచిచేశారో అంతకు మిన్నగా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ముస్లిం, మైనార్టీలు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి


కాలువ నుంచి వెలికితీసిన గల్లా వంశీకృష్ణ మృతదేహం

తెనాలి రూరల్, ఏప్రిల్ 17: సరదాగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ఆ నీటిలో గల్లంతై విద్యార్థి మృతిచెందిన విషాద ఘటన మండలంలోని సంగంజాగర్లమూడి కొమ్మమూరు కాలువ వద్ద చోటుచేసుకుంది. రూరల్ ఎస్ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం చేబ్రోలు మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ కాలేజ్‌లో బీటెక్ (సీఎస్ఈ) మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి గల్లా వంశీకృష్ణ (18), మరో నలుగురు స్నేహితులు కలిసి సంగంజాగర్లమూడి సంగమేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే మార్గ మధ్యలో బుధవారం సాయంత్రం ఈత వేసేందుకు కొమ్మమూరు కాలువలో దిగారు. సరదాగా ఈత వేస్తున్న క్రమంలో గల్లా వంశీకృష్ణ ఒక్కసారిగా నీటమునిగి గల్లంతయ్యాడు. తోటి స్నేహితులు అతడిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ అతడి ఆచూకీ లభించలేదు. దీనిపై తెనాలి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలికి వచ్చి గల్లంతైన విద్యార్థిని గాలించగా వంశీకృష్ణ మృతి చెంది నీటిలో మునిగి ఉన్నాడు. అతడి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చి పోస్టుమార్టం నిమిత్తం తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇక్కుర్రు గ్రామానికి చెందిన విద్యార్థిగా గుర్తించడం జరిగిందన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

● రామ నామస్మరణతో తరించిన భక్తజనం
● విశాలమైన చలువ పందిళ్లలో సీతారాముల కల్యాణం
● రాముల వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు
● కిటకిటలాడిన తెనాలి మెయిన్ రోడ్డు, బోసురోడ్డు


గాడిబావి సెంటర్‌లో కళ్యాణ శోభలో శ్రీసీతారాములు, హనుమాన్ చౌక్‌లో కల్యాణం జరుపుతున్న అర్చకులు

తెనాలి అర్బన్, ఏప్రిల్ 17 : పల్లె, పట్నం రామ నామస్మరణతో పులకించింది. తెనాలి పట్టణంతో పాటు రూరల్ మండల గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. శ్రీసీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు, రామాలయాలలో స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. మెయిన్ రోడ్డు, బోసురోడ్డులో విశాలమైన చలువ పందిళ్లలో అందమైన వేదికలు సిద్ధంచేసి సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. బోసురోడ్డులోని హనుమాన్ చౌక్ శ్రీసీతారాముని మందిరం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని తిలకించారు. అర్చకులు పార్థసారధి, నరసింహాచార్యులు, కల్యాణ క్రతువు నిర్వహించగా, రత్నాకరశాస్త్రి, పద్మజ దంపతులు కల్యాణం జరిపించారు. కమిటీ కార్యదర్శి కెవి.సూర్యనారాయణమూర్తి, బాలగోపాల్, సభ్యులు ఉత్సవాలను పర్యవేక్షించారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్వామివారిని దర్శించుకున్నారు. రామమందిరంలో సాయంత్రం రాముల వారిని దర్శించుకునేందుకు, కల్యాణం తలంబ్రాలు పొందేందుకు భక్తులు బారులుతీరారు. గాడిబావి సెంటర్‌లోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయం ముంగిట కన్నుల పండువగా కల్యాణం జరిపించారు. పొందుర్తి గోపాలకృష్ణ, గురునాథ ప్రసాద్ కల్యాణ క్రతువు నిర్వహించగా, బాలకృష్ణ, అలేఖ్య దంపతులు కల్యాణం జరిపించారు. ధర్మకర్త కోగంటి రాంబాబు, ఈవో అమర్‌నాథ్, గోపాలకృష్ణ, కల్యాణాన్ని పర్యవేక్షించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్వామివారిని దర్శించుకున్నారు. మారీసుపేట అప్పలస్వామి ఆలయంలో భక్తులు కల్యాణ వేదికకు దేవతామూర్తులను మేళతాళాల నడుమ తీసుకువచ్చారు. లంకా శివనందకుమార్, నారాయణస్వామి, శివాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. రజకపేటలో వీరాంజనేయస్వామి ఆలయంలో డాక్టర్ మధు, పృధ్వీలత దంపతులు కల్యాణం జరిపించారు. బాలాజీరావుపేట పట్టాభిరామస్వామి ఆలయంలో కౌన్సిలర్ సంజీవరెడ్డి, వరలక్ష్మి దంపతులు కల్యాణం జరిపించారు. ఈవో నాగమల్లేశ్వరి, అర్చకులు నాగమారుతీ పర్యవేక్షించారు. నెహ్రూ రోడ్డులోని రామాలయంలో డాక్టర్ కోటినాగయ్య, కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, మునిపల్లి ప్రసాద్ స్వామి వారిని ఊరేగించారు. మెయిన్ రోడ్డులో పలుచోట్ల వ్యాపారులు వేదికలు ఏర్పాటుచేసి రాముల వారి కల్యాణం చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి 11 గంటల వరకు మెయిన్ రోడ్డు, బోసురోడ్డు సందర్శకులతో కిటకిటలాడింది.

ఆదర్శ పాలకుడు... శ్రీరాముడు: వీరవల్లి


రాముల వారి కల్యాణంలో స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే శివకుమార్


భక్తులకు పానకం పంపిణీ చేస్తున్న వీరవల్లి మురళి, నాగభూషణం, నాగేశ్వరరావు తదితరులు

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 17: ప్రజలను కన్న బిడ్డలుగా జనరంజక పాలనను అందించిన శ్రీరామచంద్రుడు ఆదర్శపాలకుడని గణేష్‌యూత్ కన్వీనర్, టీడీపీ నాయకుడు వీరవల్లి మురళి అన్నారు. మండలంలోని అంగలకుదురులో బుధవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల వారికి కల్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూరపనేని నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరవల్లి మురళి మాట్లాడుతూ ప్రపంచంలోని తెలుగువారు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకొనే పండగ శ్రీరామనవమి పండుగ అన్నారు. ప్రజలందరికీ ఆ సీతారాముల చల్లని ఆశీస్సులు ఉండాలని కోరానని అన్నారు. గత ఐదేళ్ళుగా వైసీపీ రాక్షస పాలనతో విసిగిపోయిన ప్రజలు సుస్థిర పాలన అందించే ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించి రామరాజ్య స్థాపన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం మాట్లాడుతూ సీతారాముల చల్లని దీవెనలు ప్రజందరిపైన ఉండాలని, కొద్ది రోజులలో జరగన్ను ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ముప్పవరపు సాంబశివరావు, అమన్, నవీ


కొల్లిపర శ్రీజనార్ధనస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న పండితులు

కొల్లిపర మండలంలో...

కొల్లిపర, ఏప్రిల్ 17: దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు, ఆదర్శ దాంపత్యానికి అనితర సాధ్యమైన కర్తవ్య నిర్వహణలో అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. మండలంలో వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, గుదిబండివారిపాలెం, తూములూరు, దావులూరిపాలెం, హనుమాన్‌పాలెం, బొమ్మువానిపాలెం, అన్నవరంగౌడపాలెం తదితర గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చలువ పందిళ్ళల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాలను రంగ, రంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని చూడటానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రం కొల్లిపరలో రామాలయాల్లో పోటీలు పడి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. షిర్డీ సాయి బాబా మందిరంలో, శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జగన్నాథాచార్యులు, కుటుంబరావు, కుమారస్వామి, ప్రసాద్, పోగుల రామలింగేశ్వర శర్మ దంపతుల చేత పూజలు చేయించి భక్తులకు పానకం, వడపప్పు, ప్రసాదాలను పంపిణీ చేశారు. పలు రామాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

పొన్నూరు నియోజకర్గంలో..


పొన్నూరు సాయి మందిరంలో శ్రీరామ కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

పొన్నూరు టౌన్, చేబ్రోలు ఏప్రిల్ 17: పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం నయనానందకరంగా జరిగింది. శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా వాడవాడలా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పొన్నూరు పట్టణంలోని తెలగపాలెం కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు అంబరాన్ని అంటాయి. నవమి వేడుకలను పురస్కరించుకుని వేకువ జామున ఆలయంలోని మూలవిరాట్‌లకు పంచామృత అభిషేకాలు జరిపారు. అనంతరం ప్రత్యేక అలంకరణలుచేసి పూజలు జరిపారు. భక్త దంపతులతో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నేతాజీనగర్ కోదండ రామాలయం, ఆంజనేయస్వామి ఆలయంలోని కోదండరామాలయం, పాతపొన్నూరు ఆంజనేయస్వామి ఆలయం, సాయి నగర్‌లోని షిర్డీసాయి మందిరం, పట్టణంలోని కసుకర్రు రోడ్డులో ఏర్పాటుచేసిన నవమి పందిరిలో నవమి సందర్భంగా కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే వడ్డిముక్కల కోదండ రామాలయం, నేతాజీనగర్ రామ మందిరం, చింతలపూడి రామాలయం, వల్లభరావుపాలెం రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించి భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదాలుగా పంచిపెట్టారు. నవమి వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

● అగ్నిమాపక శాఖాధికారి సూరిబాబు

తెనాలి క్రైం, ఏప్రిల్ 17: అగ్నిప్రమాదాల నివారణలో ముందస్తు చర్యలు చేపట్టాలని అగ్నిమాపక శాఖాధికారి సూరిబాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జనసమర్థం ఉన్న ప్రాంతాల్లోను, హాస్పటల్స్, విద్యా సంస్థలు, సినిమా హాల్స్, మాల్స్ తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక నివారణ పరికరాలను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మహిళలు ప్రత్యేకంగా వంట సమయాల్లో జరిగే అగ్నిప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయటపడటానికి తగిన అవగాహన ఉండాలని వీటిపై కరపత్రాలు, ప్రదర్శనల ద్వారా అగ్నిమాపక సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది సాయిబాబు, జి.వి.సుబ్బారావు, నాగేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, జి.రవి, తదితరులు పాల్గొన్నారు.

నిప్పుతో నిర్లక్ష్యం వద్దు: ప్రసాదరావు


మంటలను అదుపు చేసే పద్ధతిపై మహిళకు శిక్షణ ఇస్తున్న అధికారులు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 17: నిప్పుతో నిర్లక్ష్యం వహించరాదని ఫైర్ ఆఫీసర్ కె.ప్రసాదరావు అన్నారు. పట్టణంలోని భావనగర్‌కాలనీ అపార్ట్‌మెంట్ వాసులకు బుధవారం మంటల అదుపుపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. గ్యాస్ సిలెండర్ వద్ద మంటలు చెలరేగిన సమయంలో మంటలు అదుపుచేసే పద్ధతులను మహిళలతో ప్రయోగపూర్వకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

నిషేధిత సిగరెట్లు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న సిగరెట్ బండిళ్ళు

తెనాలి క్రైం, ఏప్రిల్ 17: అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత సిగిరెట్లను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, వన్‌టౌన్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపిన సమాచారం మేరకు పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లోని చైతన్య జనరల్ స్టోర్స్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించగా సుమారు రూ.6లక్షలు విలువైన 12వేల ప్యాకెట్ల సిగిరెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆరోగ్యంపై తీవ్ర హాని కలిగించే గోల్డ్‌స్టాంగ్ బ్రాండ్ సిగిరెట్లుగా అధికారులు గుర్తించారు. షాపు యజమాని కేతవరపు నామయ్య క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ శ్రీనివాస రెడ్డి, వన్‌టౌన్ ఎస్ఐ షేక్ కరిముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.


మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ జయనాగలక్ష్మి, ఎంపీటీసీ వెంకటనరసమ్మ తదితరులు

ఉమ్మడి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి

● సంగంజాగర్లమూడి సర్పంచ్, ఎంపీటీసీ

తెనాలి రూరల్, ఏప్రిల్ 17: తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో, గ్రామాల్లో నిజమైన అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం అందనుందని సంగంజాగర్లమూడి గ్రామ సర్పంచ్ పాలడుగు జయనాగలక్ష్మి, ఎంపీటీసీ పసుపులేటి వెంకటనర్సమ్మ అన్నారు. బుధవారం మండలంలోని సంగంజాగర్లమూడిలో ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గ్రామ ఉమ్మడి పార్టీ నాయకులతో కలిసి సూపర్ సిక్స్ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు కొత్త రమేష్‌బాబు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఎల్.సాయికృష్ణ, వై.సత్యనారాయణ, గోపి, కనకయ్య పలువురు ఉమ్మడి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి, నిర్వాహక కమిటీ సభ్యులు

వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

తెనాలి రూరల్, ఏప్రిల్ 17: మండలంలోని కొలకలూరు గ్రామంలో కొలువుదీరి ఉన్న శ్రీవేణుగోపాల స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. బుధవారం వేణుగోపాలకృష్ణ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గ్రామ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి పాల్గొన్నారు. అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. కార్యక్రమంలో నల్లిబోయిన నాగేశ్వరరావు, నల్లగొర్ల నాగరాజు, సాంబయ్య, బి.సాంబశివరావు, నాగయ్య, గంగసాని కాటంరాజు, మొవ్వ గంగాద్రి, బొంతా శ్రీనివాసరరావు, భాస్కరరావు, వెంకటేశ్వరరావు పలువురు యాదవ సంఘీయులు, భక్తులు పాల్గొన్నారు.


వార్డులో మహిళతో మాట్లాడుతున్న నరేంద్రకుమార్

టీడీపీతోనే ముస్లింల సంక్షేమం: ధూళిపాళ్ళ

● 20, 21 వార్డులో నరేంద్రకుమార్ పర్యటన ● టీడీపీలో చేరిన యువకులు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 17: ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ నిరంతరం పాటుపడిందని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చెప్పారు. పట్టణంలోని 20, 21 వార్డులో బుధవారం నరేంద్రకుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోకి విచ్చేసిన నరేంద్రకుమార్‌ను ముస్లిం మైనార్టీలు ఘన స్వాగతం పలికారు. వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడమే కాకుండా టీడీపీ మ్యానిఫెస్టో సూపర్-6 పథకాల గురించి నరేంద్రకుమార్ ప్రచారం చేశారు. అనంతరం నరేంద్రకుమార్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమంపై వైసీపీ మొసలి కన్నీరు కారుస్తోందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ముస్లింల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. ముస్లింలకు తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన అనేక సంక్షేమ పథకాలను నిలిపివేసి వారి ప్రయోజనాలను వైసీపీ అడ్డుకుందని ఆరోపించారు. పేద యువతుల వివాహాలకు అడ్డగోలు నిబంధనలు విధించటం విడ్డూరంగా ఉందన్నారు. పురపాలక సంఘంలో వార్డుల పర్యటనలో ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కనిపిస్తుందని ఆరోపించారు. మంచినీరు రావటంలేదని మహిళలు తెలుపుతున్న సమస్యలు వర్ణనాతీతం అన్నారు. పురపాలక సంఘం అధికారులకు కానీ, పాలకులకు కానీ ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్ని నరేంద్ర కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన యువకులు....

పొన్నూరు పట్టణంలోని 20వ వార్డుకు చెందిన వైసీపీ కుటుంబాలు, యువకులు బుధవారం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. షేక్ కాలేషా, పఠాన్ షన్నూ, షేక్ కరీమ్, బాషా, షేక్ నజీర్, పఠాన్ సదామ్ ఖాన్, షేక్ మొహిద్దీన్, పఠాన్ మౌలాలీ తదితరులు కుటుంబాలతో సహా టీడీపీలో చేరారు.

కల్యాణోత్సవంలో ప్రసాదాన్ని స్వీకరించిన కోతి


సీతారాముల కల్యాణం పూర్తయిన తర్వాత ప్రసాదాన్ని స్వీకరిస్తున్న వానరం (కోతి)

పెదకాకాని, ఏప్రిల్ 17: శ్రీరామనవమి పర్వదినాన సీతారాముల కల్యాణం వేడుక పూర్తి కాగానే పెదకాకానిలో ఓ వానరం(కోతి) ప్రసాదాన్ని స్వీకరించింది. పెదకాకానిలోని సదా శివయ్యకాలనీలో కల్యాణం జరిగినంతసేపు అక్కడే ఉండి వీక్షించింది. కల్యాణం పూర్తికాగానే ఆ వానరం వచ్చి కేవలం ప్రసాద మాత్రమే తీసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయింది. దీంతో సాక్షాత్తు ఆంజనేయ స్వామి వచ్చి ప్రసాదం స్వీకరించినట్లుగా భక్తులు భావిస్తున్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 17: సాధారణ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణను ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎన్నికల (రిటర్నింగ్) అధికారి అనంత లక్ష్మీకుమారి తెలిపారు. స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 25వ తేదీ నామినేషన్ల స్వీకరణకు చివరిరోజు అని చెప్పారు. 26వ తేదీన నామినేషన్ల స్క్రూట్నీ ఉంటుందన్నారు. 29వ తేదీ లోపు అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నామినేషన్లను ప్రతిసారి తహసీల్దార్ కార్యాలయంలో స్వీకరించేవారని, అయితే ఈసారి మున్సిపల్ కార్యాలయంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లోని రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. సెలవు దినాలలో తప్ప మిగిలిన రోజులలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ అధికారి స్వీకరిస్తారని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనావళి మేరకు నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనావళిని అనుసరించి తమకు సహకరించాలని ఆమె కోరారు. రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయానికి వంద మీటర్ల దూరంలోనే ర్యాలీని నిలిపివేయాలన్నారు. అభ్యర్థితో కలిసి ఐదుగురు మాత్రమే వచ్చి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్‌కు సంబంధించిన ర్యాలీకి మూడు వాహనాలు మాత్రమే వాడాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలను అందరూ విధిగా పాటించాల్సిందేనన్నారు.


లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రావి వెంకట రమణ

రావి నేతృత్వంలో టీడీపీలోకి

పసుపు కండువాలతో ఆహ్వానించిన లోకేశ్

గుంటూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లు 53 మంది టీడీపీలో చేరారు. వీరికి బుధవారం యువనేత లోకేశ్ పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముప్పాళ్ల విశ్వేశ్వరరావు, గింజుపల్లి సుబ్బారావు, కమ్మ నాగమల్లేశ్వరరావు, మదమంచి శ్రీనివాసరావు, యలవర్తి నరసింహరావు, రావిపాటి కృష్ణప్రసాద్, కుర్రా శివనాగేశ్వరరావు, గుంటుపల్లి రవిబాబు, గురజవోలు పద్మావతి, ఘంటా కామేశ్వరరావు, వణుకూరు వీరారెడ్డి, పేరం శ్రీనివాసరావు, మొగిలి భరత్ కుమార్, కొమ్మినేని స్వామి, అరవపల్లి రాంబాబు, ఆరే నరేంద్ర, మద్దినేని శ్రీనివాసరావు, కంచర్ల కోటేశ్వరరావు, నల్లగొర్ల ఓబయ్య, పాటిబండ్ల రాంబాబు, పాగోలు శివకృష్ణ, వేముల శివపార్వతి, పురుషోత్తపట్నం గోకుల్ రావు, దాసరి కుమారస్వామి, అన్నవరపు కృష్ణచైతన్య, షేక్ సుభాని, షేక్ బాషా, షేక్ సూఫియా సుల్తాన్, కొండబోలు బ్రహ్మయ్య, షేక్ మక్బూల్, యామిని శ్రీహరి, ముక్కామల విజయబాబు, బన్నారావూరి శివరామకృష్ణ, షేక్ వాహిదుల్లా, షేక్ మౌలాలి, కంచర్ల మహేష్ పాల్, కటికల చంద్రకుమార్, జొన్నకూటి లక్ష్మీకాంత్, జాస్తి సాంబశివరావు, పిల్లి ప్రసాదరావు, మానుకొండ రవికాంత్, నాగళ్ల శ్రీనివాసరావు, గద్దె కిషోర్, గుండాల ప్రసాద్, సురభి దానయ్య, మోపర్తి శంకర్, రమావత్ హరినాయక్, సందేటి కొండలు, జంగా రాజేష్, కొత్తపల్లి దిలీప్, గూడూరి సాయికృష్ణ, యడ్లపల్లి శేషగిరిరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, చిట్టాబత్తిన చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

